KANCHARLA
# మనసులో మాట
నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. | సంచలన తెలుగు దిన పత్రిక
## కోస్తాంధ్ర
రాజమహేంద్రవరం | కాకినాడ | కోనసీమ
అమలాపురం | తణుకు | ఏలూరు | భీమవరం
శనివారం 30 మే 2026 పేజీలు 16



### సీ.ఎం పర్యటన ఏర్పాట్లు
# పటిష్ఠంగా చేపట్టాలి
### జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్

**కాకినాడ (మనసులో మాట) మే 29**

రాష్ట్ర ముఖ్యమంత్రి జూన్ 1 వ తేది న కాకినాడ జిల్లాలో జరిపే పర్యటనకు అన్ని ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎమ్.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం ఆయన కలెక్టరేటు కోర్టు హాలులో వివిధ శాఖల జిల్లా అధికారులతో నేరుగాను మండల మున్సిపల్ అధికారులుతో వీడియో కాన్ఫరెన్సు ద్వారాను సమన్వయ సమావేశం నిర్వహించి రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు చేపట్టవలసిన ..మిగతా 2లో

# పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలి

- అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి
- గోదావరి కాలుష్యాన్ని నియంత్రించేందుకు ప్రత్యేక ప్రణాళికతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుంది..
- త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబు పుష్కర పనులపై సమీక్ష నిర్వహించనున్నారు..
- రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల



**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 29:**

పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని, అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. శుక్రవారం గోరంట్ల కార్యాలయంలో మున్సిపల్, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, పలు శాఖల అధికారులతో రాబోయే పుష్కరాల పనులపై ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ ..మిగతా 2లో



# సీఎం పర్యటన ఏర్పాట్లు
### పరిశీలించిన ఎమ్మెల్యే, కలెక్టర్

**తుని (మనసులో మాట) మే 29:**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తుని పర్యటనా ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. యనమల దివ్య ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత ప్రభుత్వాధినేత చంద్రబాబు తుని నియోజకవర్గ పర్యటన ప్రాధాన్యతను సంతరించుకుంది. యనమల ఫ్యామిలితో సీఎం చంద్రబాబు కు ఉన్న అనుబంధం తుని నియోజకవర్గ ప్రగతికీ బాటలు పరుస్తుందని విశ్లేషకులు అంటున్నారు.ఇటీవల సీఎంతో బేటీ అయిన ఎమ్మెల్యే యనమల దివ్య ఆయనను నియోజకవర్గ పర్యటనకు ఆహ్వానించారు. ఈనేపథ్యంలో జూన్ 1వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు తుని మండలం చామవరం రానున్నారు. ఉదయం 11 గంటల నుండి 4 గంటల వరకు చామవరంలోనే చంద్రబాబు పర్యటన షెడ్యూల్ ఖరారు అయింది.తొలుత ప్రజా వేదిక లో సీఎం ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారు.అనంతరం భోజన విరామం తర్వాత ముఖ్యమంత్రి ఇంటింటికీ వెళ్ళి పేదలకు పెన్షన్లు అందజేస్తారు.ఈకార్యక్రమం ముగిసిన తర్వాత పార్టీ శ్రేణులతో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా సమావేశం అవుతారని ప్రభుత్వ విఫ్ యనమల దివ్య మీడియాకు తెలిపారు. ఇవాళ ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ తో ఎమ్మెల్యే యనమల దివ్య చర్చించారు.అంతకు ముందు ఆమె పార్టీ నేతలతో చామవరాన్ని సందర్శించారు. సీఎం పర్యటనా ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలించారు.వేసవి తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలకు సకల సదుపాయాలు కల్పిస్తున్నామని సభా ప్రాంగణమంతా ఎయిర్ కండిషన్ మిషన్లు అమర్చాలని ఆదేశించారు. అలాగే సుమారు 4 వేల మందికి భోజన ఏర్పాట్లు చేస్తున్నామని ఎమ్మెల్యే యనమల దివ్య వెల్లడించారు.ఏర్పాట్లు అన్నీ పక్కాగా ఉండాలని అధికారులను ఆమె ఆదేశించారు.

# సీడబ్ల్యూసీ గోడౌన్ వద్ద లారీ డ్రైవర్ల ఆందోళన

2

- మొక్కజొన్న లోడుతో వచ్చి వారం రోజులు కావస్తోంది
- లోడు దింపుకోరు... ఇంటికెలా వెళ్ళాలి
- కుటుంబాలను ఎలా పోషించాలి... కిస్తీలు ఎలా చెల్లించాలి
- ఆర్టీవోలు బలవంతంగా పంపించారు
- లారీ దిగుమతికి రూ.3500లు వసూలు
- లారీ డ్రైవర్ల ఆవేదన





16

# నేటితో 'జనగణన' గడువు పూర్తి

# స్వీకరించబడిన ప్రతి అర్జీకి నాణ్యమైన పరిష్కారం చూపాలి

**ఏలూరు/ నిడమర్రు, మే 29(మనసులో మాట)**

ఉంగుటూరు నియోజకవర్గం నిడమర్రు మండల ప్రజా పరిషత్తు కార్యాలయ ..మిగతా 2లో





## పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడుతూ గోదావరి కాలుష్యాన్ని నియంత్రించేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళుతోందని, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రెండు రోజుల పాటు క్షేత్రస్థాయిలో పర్యటించి అధికారులతో సమీక్ష నిర్వహించి అనేక సూచనలు చేశారని తెలిపారు. త్వరలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుష్కర పనులపై సమీక్ష నిర్వహిస్తారని, ప్రణాళికా బద్ధంగా పనులు నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధం కావాలని తెలిపారు. ముఖ్యంగా రాబోయే వర్షా కాలంలో ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా మురుగు నీరు సకాలంలో బయటకు వెళ్లేలా డ్రెయినేజీ వ్యవస్థను మెరుగుపరచాలని, పుష్కరాల నాటికి పట్టణంలో చేపడుతున్న రహదారులు, కాలువలు, పారిశుధ్య పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, నీటిమునిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. డ్రెయినేజీ శుభ్రపరిచే పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని, వర్షపు నీరు నిల్వ కాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సీడబ్ల్యూసీ గోడౌన్ వద్ద లారీ డ్రైవర్ల ఆందోళన

**తాడేపల్లిగూడెం (మనసులో మాట) మే 29:**

తెలంగాణ నుంచి మొక్కజొన్న లోడుతో వచ్చిన లారీలు గత వారం రోజుల పైబడి దిగుమతికి నోచుకోక లారీ డ్రైవర్లు నానా అవస్థలు పడుతున్నారు. దీంతో చేసేది లేక శుక్రవారం తాడేపల్లిగూడెం సీడబ్ల్యూసీ గోడౌన్ వద్ద లారీ డ్రైవర్లు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు లారీ డ్రైవర్లు మాట్లాడుతూ ఆర్టీవో అధికారులు బలవంతంగా మొక్కజొన్న లోడు వేసి పంపించారని, తాము వెళ్ళమని చెప్పిన వినలేదని వాపోయారు. లైసెన్సులు, ఫోన్లు లాక్కోవడంతో పాటు ఇష్టా రీతిగా దుర్భాషలాడారని ఆరోపించారు. అన్ని అనుమతులతో తాడేపల్లిగూడెం సీడబ్ల్యూసీ గోడౌన్ కు వస్తే సరుకు బాగోలేదని తమను వారం పైబడి లోడు దించకుండా ఆపేసారన్నారు. రోజుల తరబడి ఇక్కడే ఉంటే తమ కుటుంబాలను ఎలా పోషించాలని, కిస్తీలు ఎలా చెల్లించాలని ప్రశ్నించారు. గురువారం రాత్రి వీచిన ఈదురుగాలకు కరెంటు తీగలు తెగిపడ్డాయని, తృటిలో తప్పించుకున్నామని పేర్కొన్నారు. గత వారం రోజులుగా తినడానికి తిండి లేక, ఉండడానికి నిలువ నీడ లేక ఇబ్బందులు పడుతున్నామని పలువురు లారీ డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఎండకు ఎండి... దోమలతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. లారీ గోడౌన్ లోకి వెళ్లి తిరిగి రావడానికి దశల వారీగా ఒక్కో లారీకి రూ.3500లు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. పైగా లారీలను పంపించే అక్కడే దిగుమతి చేయాలని, లేదంటే రైతు చేతికి అప్పగించాలని చెప్పారు. తమకయ్యే ఖర్చులు ఎవరిస్తారని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి లోడు దిగుమతి చేసుకోవాలని కోరారు. దీనిపై సీడబ్ల్యూసీ అధికారులను వివరణ కోరేందుకు ప్రయత్నించగా మీడియాను అనుమతించకపోవడం గమనార్హం.

# సీ.ఎం పర్యటన ఏర్పాట్లు పటిష్ఠం గా చేపట్టాలి

(మొదటిపేజీ తరువాయి)

చర్యలను సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జూన్ 1వ తేదీన తుని నియోజకవర్గంలోని చామవరం గ్రామంలో పేదల సేవలో ప్రజావేదిక పెన్షన్ల పంపిణీ లబ్ధిదారులతో ముఖాముఖి పార్టీ కేడర్ తో సమావేశం కార్యక్రమాలలో పాల్గొంటారని తెలిపారు. ముఖ్యమంత్రి కార్యాలయం జారీ చేసిన అధికారిక షెడ్యూల్ ప్రకారం ఆయన జూన్ 1న ఉదయం 10 గంటలకు గుంటూరు జిల్లా ఉండవల్లి నివాసం నుండి హెలికాప్టర్ ద్వారా బయలుదేరి ఉదయం 10.50 గంటలకు కాకినాడ జిల్లా తుని మండలం చామవరం గ్రామం లోని హెలిప్యాడ్‌కు చేరుకుంటారని అక్కడ నుండి ఉదయం 11 గంటలకు ప్రజా వేదిక బహిరంగ సభా ప్రాంగణానికి చేరి మధ్యాహ్నం 12.40 గంటల వరకు ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. అనంతరం మధ్యాహ్నం 12. 45 గంటల నుండి 2 గంటల వరకు హెలిప్యాడ్ సమీపంలోని రిజర్వ్డ్ వెన్యూలో భోజన విరామం ఉంటుందన్నారు. మధ్యాహ్నం 2.10 గంటల నుండి 2.30 గంటల వరకు చామవరంలోని ఒక లబ్ధిదారుని ఇంటికి వెళ్లి స్వయంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ చేసి వారితో ముఖాముఖిగా ముచ్చటి. అనంతరం 2. 45 సాయంత్రం



4. 10 వరకూ పార్టీ కేడరు సమావేశంలో పాల్గొని, 4. 25 గంటలకు చామవరం నుండి హెలికాప్టర్ లో తిరుగు ప్రయాణమై సాయంత్రం 5. 15 గంటలకు ఉండవల్లి నివాసానికి చేరుకుంటారనని తెలిపారు. ఈ పర్యటన ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ ఓవరాల్ సూపర్‌వైజరీ ఆఫీసర్‌గా పర్యవేక్షిస్తారన్నారు. అలాగే విఐపి భద్రత కాన్వాయ్ బందోబస్తు రూట్ మాప్ అంశాలను పోలీస్ శాఖ చేపట్టాలన్నారు. హెలిప్యాడ్ వేదిక ఏర్పాట్లను వర్షం పడకుండా పండల్స్ ఏర్పాటు రోడ్ల గుంతల పూడ్చే పనులను ఆర్ అండ్ బి పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు చేపట్టాలన్నారు. అత్యవసర మందులు స్పెషలిస్ట్ డాక్టర్లు అంబులెన్స్‌ను సిద్ధంగా ఉంచడం సభ ప్రాంగణాల్లో మెడికల్ క్యాంపులను వైద్య ఆరోగ్య శాఖ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ఏర్పాటు ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా సమన్వయం సమాచార పౌర సంబంధ శాఖ నిర్వహించాలని వి.వి.ఐ.పి ఆహార పరీక్షల బాధ్యత అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్‌కు సభకు వచ్చే ప్రజలకు మజ్జిగ తాగునీరు స్నాక్స్ అందించే బాధ్యతను సివిల్ సప్లైస్ అధికారులకు అప్పగించారు. అలాగే పర్యటన ప్రాంతాలలో పారిశుద్యం సుందరీకరణ పనులను తుని మున్సిపల్ కమీషనర్ యండిఓలను ఆదేశించారు. ఈ పీడీసీఎల్ నిరంతర విద్యుత్ సరఫరాను, ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ అవసరమైన చోట ఇంటర్నెట్ సదుపాయాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వేదికల వారీగా ఇన్‌ఛార్జ్‌లను నియమించి పిడి,డిఆర్డిఏ కు హెలిపాడ్ కాకినాడ ఆర్డిఓకు చామవరం ప్రజావేదిక స్టాళ్లు పెద్దపురం ఆర్డిఓకు ప్రధాన వేదిక బాధ్యతలను అప్పగించారు. అధికారులందరూ జాయింట్ కలెక్టర్ సూచనలను పాటిస్తూ ఎటువంటి లోటుపాట్లు లేకుండా అత్యంత జాగ్రత్తతో ఈ విధులను నిర్వహించాలని కలెక్టర్ గారు ఆదేశించారు.

# స్వీకరించబడిన ప్రతి అర్జీకి నాణ్యమైన పరిష్కారం చూపాలి

(మొదటిపేజీ తరువాయి)

సమావేశ మందిరంలో శుక్రవారం నిడమర్రు గ్రామానికి సంబంధించిన రెండవ విడత "ఒక నెల ఒక నియోజకవర్గం నాలుగు పర్యటనలు" కార్యక్రమంలో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన గ్రామసభను నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడలు సంయుక్తంగా ప్రజలు నుండి అర్జీలను స్వీకరించారు. ముందుగా గతవారంలో వచ్చిన 164 అర్జీలుపై శాఖలు వారీగా సమీక్షించి, పరిష్కారలో వెనుకబడిన శాఖల అధికారులపై జిల్లా కలెక్టరు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు ఒక నెల ఒక నియోజకవర్గం నాలుగు పర్యటనలు నిర్వహిస్తున్న కార్యక్రమానికి జిల్లా, మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరై ప్రజా సమస్యలు పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజలు నుండి అర్జీలను చిరునవ్వుతో స్వీకరించి, వారి సమస్యలను పూర్తిగా విని, క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి శాశ్వత పరిష్కారం చూపాలని అన్నారు. నేడు స్వీకరించిన అర్జీలుపై తీసుకున్న చర్యలను వచ్చే సమావేశానికి పూర్తిస్థాయి నివేదికతో హాజరు కావాలని అధికారులకు ఆదేశించారు. ప్రజాసమస్యలను పారదర్శకంగా పరిష్కరించి ప్రజలకు మరింత చేరువకావాలని, పరిష్కారం కాని సమస్యలుపై అర్జీదారులకు సరైన కారణాలను వివరించాలని జిల్లా కలెక్టరు స్పష్టం చేశారు. నాలుగు విడతలు పిజిఆర్ఎస్ కార్యక్రమాలు ముగింపు నాటికి నూరుశాతం అర్జీలు పరిష్కరించేలా అధికారులు కృషిచెయ్యాలని సూచించారు. ఒక్కసారి వచ్చిన అర్జీ మరలా అదే అర్జీరాకుండా శాశ్వత పరిష్కారం చెయ్యాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సూచనలు మేరకు ప్రతి నియోజకవర్గంలో నెలలో నాలుగు వారాలు పిజిఆర్ఎస్ కార్యక్రమాలు నిర్వహించుట మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. ప్రతి సమస్యను ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కారం చూపాలని అధికారులను కోరారు. అర్జీలను పరిశీలించకుండా ఎట్టి పరిస్థితుల్లోనూ ముగింపు చెయ్యవద్దని స్పష్టం చేశారు. స్నేహపూరిత వాతావరణంలో సమస్యలు పరిష్కారానికి అధికార్లు మనస్సుపెట్టి సమస్యలను పరిష్కారం చూపాలని కోరారు. సమస్యలు తమ పరిధిలో లేకపోతే సంబంధిత అంశాన్ని అర్జీదారునికి స్పష్టంగా తెలియచెయ్యాలని, జిల్లా పరిధిలో లేనిఅంశాలను తెలియజేస్తే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి సమస్యలు పరిష్కారానికి కృషిచేస్తానని అన్నారు.నిడమర్రు మండలం నిడమర్రు గ్రామ నివాసి మైలవరపు సురేంద్రకుమార్ మా గ్రామంలో త్రాగునీటి కొరత తీర్చుటకు రెండవ ఓహెచ్ఎస్ఆర్ మంజూరు చెయ్యాలని కోరారు, నిడమర్రు మండలం పెదనింద్రకొలను గ్రామానికి చెందిన తిరుమలశెట్టి సురేష్ లోవోల్టేజీ సమస్యను పరిష్కారం చూపాలని కోరారు, నిడమర్రు మండలం పెదనింద్ర కొలను గ్రామానికి చెందిన నిప్పులేటి నాగ వెంకట కుమార స్వామి స్మశాన వాటిక ఆధునికీకరణ, మౌళిక సదుపాయాలు కల్పించాలని కోరారు, నిడమర్రుకు చెందిన కన్నాజీ వెంకన్న డ్రైనేజీ సమస్య చాలా ఇబ్బందులుగా ఉన్నాయి పరిష్కారం చూపాలని కోరారు, ప్రజల అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

## నేటితో 'జనగణన' గడువు పూర్తి

(మొదటిపేజీ తరువాయి)

చేయవలసిన పట్టాదార్ పాస్ పుస్తకాలు, తదితర అంశాలపై శుక్రవారం సాయంత్రం రెవిన్యూ అధికారులతో జాయింట్ కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా అభిషేక్ గౌడ మాట్లాడుతూ జనగణన ను ఈనెల 30వ తేదీలోగా పూర్తి చేయవలసి ఉన్నప్పటికీ ఇంకా పూర్తి కాకపోవడంపై జేసీ తహసీల్దార్లపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, జనగణన ను పూర్తిచేసేందుకు కేవలం ఒక్కరోజు మాత్రమే ఉందని, నిర్దేశించిన సమయంలోగా పూర్తిచేయవలసిన బాధ్యత తహసీల్దార్లదేనని ఈ విషయంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తప్పవన్నారు. ప్రస్తుతం చేస్తున్న జనగణనను 2011 జనాభా వివరాలతో పోల్చి చూడాలన్నారు. జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి బడ్జెట్ లో నిధుల కేటాయింపులో జనగణన వివరాలు అత్యంత ప్రధానమైనదని, సరైన జనాభా వివరాలు లేకపోతే బడ్జెట్ నిధుల కేటాయింపులు తగ్గిపోయే ప్రమాదం ఉందన్నారు.

జనగణన లో శాశ్వత వలసదారులను మాత్రమే పరిగణనలోనికి తీసుకోవాలన్నారు. జనగణన ప్రాముఖ్యత తెలియజేసి ప్రతీ ఒక్కరూ తమ కుటుంబ సభ్యులు వివరాలు, తదితర వివరాలను అందించేలా ప్రజలకు అవగాహన కలిగించి, నూరుశాతం గణన జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో జూన్ నెలలో పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీకి ఏర్పాట్లు చేయాలనీ తహసీల్దార్లను ఆదేశించారు.

మనసులో మాట

# బడి పిలుస్తోంది స్పెషల్ డ్రైవ్

- లక్ష్మి వారపు పేటలో ఐదు పాఠశాలల మెగా ఎన్రోల్మెంట్ డ్రైవ్
- 14మంది విద్యార్థులు నేడు ప్రభుత్వ బడిలో చేరిక

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 29:**

రానున్న విద్యా (202627) సంవత్సరానికి ముందస్తుగా అమలు చేసిన ప్రణాళిక విజయవంతం అయిందని జిల్లా విద్యాశాఖాధికారి కంది వాసుదేవరావు తెలిపారు. స్థానిక లక్ష్మి వారపు పేటలో ఈ ఉదయం ఐదు ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో, మెగా ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించారు. లక్ష్మి వారపు పేట, కోర్లమ్మ పేట, దేవి చౌక్ పాఠశాల అవాస ప్రాంతాలలో తల్లిదండ్రులతో కలసి, మాట్లాడి విద్యార్థులను బడికి చేర్పించారు. శుక్రవారం డ్రైవ్ లో ముగ్గురు విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలలో చేరినట్లు, మొత్తం నేడు 14 అడ్మిషన్స్ జరిగినట్లు డీఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎంఈఓ ఎంవీఎం సుబ్రహ్మణ్యం, ఎంఈఓ 2 రమా రజని, సెయింట్ జాన్స్ రివర్ డేల్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జున్, ఉర్దూ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్రహ్మణ్యేశ్వరి, లూథరన్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్యామ్ హసీన్, కోర్లమ్మపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్లేశ్వరరావు, వీరభద్రపురం స్పెషల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎస్ సుమలత, సీఆర్ఎంటీ లు, జయంతి శాస్త్రి, కుమారి, జే శ్రీనివాసరావు, పబ్బినీడి ప్రసాద్, కోటేశ్వరి, సునీత, నాగలక్ష్మి, ఇందిర తదితరులు పాల్గొన్నారు.





## పరీక్షలు ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించాలి

**ఏలూరు, మే 29(మనసులో మాట)**



ఏలూరు అశోక్ నగర్ కెపిడిటి ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఎస్ఎస్ సి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ పరీక్ష గదుల్లోకి ఇన్విజిలేటర్లు, సిబ్బంది, విద్యార్థులు సేల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకు రాకూడదన్నారు. మాస్ కాపీయింగ్ జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ పరీక్ష సెంటర్లో ఎంతమంది హాజరు కావాల్సి ఉంది, ఈ రోజు ఎంతమంది హాజరయ్యారని జిల్లా కలెక్టరు ఆరాతీశారు. విద్యార్థులు అరగంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు. పరీక్షా కేంద్రాలు పరిధిలో 144 సెక్షన్ ఖచ్చితంగా అమలు చెయ్యాలని, పరీక్షా కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో జీరాక్స్ కేంద్రాలను, ఇంటర్ నెట్ సెంటర్లను మూసివేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పరీక్ష సమయంలో ఎటువంటి విద్యుత్తు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్ని పరీక్షా కేంద్రాలు వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్లను, అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని అన్నారు. ప్రతి రూమ్ వద్ద చల్లటి త్రాగునీటి సౌకర్యాన్ని తప్పనిసరిగా ఏర్పాట్లు చెయ్యాలని అన్నారు.

## వర్గీకరణకు వ్యతిరేకంగా దేశవ్యాప్త ఉద్యమం

- రాక్స్ జాతీయ అధ్యక్షుడు ; రత్నాకర్

**సామర్లకోట. (మనసులో మాట) మే 29;**

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా దేశవ్యాప్త ఉద్యమాన్ని చేపడుతున్నట్లు రాక్స్ జాతీయ అధ్యక్షులు ఆర్.ఎస్. రత్నాకర్ తెలిపారు. సామర్లకోట లైన్స్ క్లబ్ ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2004 సుప్రీంకోర్టు రిజర్వేషన్ల వర్గీకరణ వ్యతిరేకంగా నిర్ణయించడం జరిగిందన్నారు. కొన్ని రాష్ట్రాలకు చెందిన ప్రభుత్వాలు, ప్రధాని నరేంద్ర మోడీ, కొన్ని రాజకీయ పార్టీల కుట్రపంతంగా ఇటీవల ఎస్సీ వర్గీకరణ జరిగిందన్నారు. రాజకీయ కుట్రలతో చేపట్టిన ఎస్సీ వర్గీకరణ తక్షణమే రద్దు చేయాలని రత్నాకర్ డిమాండ్ చేశారు. ఇప్పటికే దక్షిణాది రాష్ట్రాల్లో మాల మహానాడు ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ నష్టాలను ప్రజలకు వివరిస్తూ పర్యటించడం జరిగిందని రత్నాకర్ తెలిపారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లోనూ వర్గీకరణ కారణంగా భారీ నష్టం వాటిల్లుతుందని, వర్గీకరణను రద్దు చేసే వరకు జాతీయస్థాయి ఉద్యమాన్ని కొనసాగించడమే లక్ష్యంగా చర్యలు చేపట్టినట్లు రత్నాకర్ తెలిపారు. భారత రత్న బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారం ఎన్నో దళిత వర్గాలు ఇబ్బందులకు గురవుతుండగా రిజర్వేషన్ ఫలాలు కొందరికి మాత్రమే లభించడం దారుణమని రత్నాకర్ ఆరోపించారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగం ద్వారా వర్గీకరణ రద్దు చేయాలని రత్నాకర్ డిమాండ్3 చేశారు. ఈ సమావేశంలో నేతలు లింగం శివప్రసాద్, నేతల హరిబాబు, రాంప్రసాద్, కొప్పుల ప్రేమ బాబు, కోసి కొండబాబు, బిపేల్ పండు,డోనం లక్ష్మణ బాబు, అమ్మ బొమ్మల సాయి, నేతల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నేతలు అంతా నివాళులు అర్పించారు.




## ఇక పై గ్రంథాలయాలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు

- సర్వ సభ్య సమావేశం తీర్మానం: చైర్మన్ భూపతి రాజు

**కాకినాడ (మనసులో మాట) మే 29**



ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో శుక్రవారం సంస్థ అధ్యక్షుడు భూపతి రాజు ఈశ్వరరాజు వర్మ (సాయిబాబు రాజు) అధ్యక్షతన సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంధాలయ సంస్థ సభ్యులైన జిల్లా విద్య శాఖాధికారి జిల్లా పౌర సంబంధాల శాఖాధికారి ఉప సంచాలకులు, జిల్లా వయోజన విద్య శాఖాధికారి జిల్లా పంచాయితీ అధికారి, గ్రంథాలయ సంస్థ సెక్రటరీ పాలంకి నాగరాజులతో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసారు. గ్రంథాలయ సంస్థలో ఉన్న ఉద్యోగుల సౌకర్యార్థం కొన్ని ప్రాంతాల్లో లైబ్రరీన్ గా ఉద్యోగం నిర్వహిస్తున్న ఉద్యోగులకు టైం అయిన తర్వాత వారికి ప్రయాణ సౌకర్యం ఇబ్బందిగా ఉన్నదని అధ్యక్షుడు దృష్టికి తీసుకురాగా ఆయన ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉద్యోగం నిర్వహించే విధంగా టైమును సభ్యుల సమక్షంలో తీర్మాణం చేశారు. అలాగే 26 లైబ్రరీల కు దాతల సహకారంతో అక్కడ అవసరమైన ఫర్నిచర్ పుస్తకాలు వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరాలు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా 67 గ్రంథాలయాల్లో ఏర్పాటు చేయడం జరిగిందని ఈ శిక్షణా శిబిరాలకి ఎన్నడూ లేని విధంగా చాలా బాగా ప్రజల నుంచి స్పందన వచ్చినట్లు అధ్యక్షుడు భూపతిరాజు ఈశ్వరరాజు వర్మ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సినియర్ అసిస్టెంట్ శ్రావ్య డిప్యూటీ లైబ్రేరియన్ కిషోర్ కార్యాలయ సిబ్బంది ఎస్.రాజు టి.సాయి వెంకటరావులు పాల్గొన్నారు,



## శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి దంపతులు

**తిరుమల / రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 29:**

రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు), ఆయన సతీమణి మాజీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవాని, వారి తనయుడు ఆదిరెడ్డి జయేష్ నాయుడు కుటుంబ సమేతంగా తిరుమలలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ అర్చకులు వేదాశీర్వచనం అందించి, స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, రాజమహేంద్రవరం నగర ప్రజల ఆయురారోగ్యాలు, శ్రేయస్సు కోసం శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని వేడుకున్నారు.

## తెగిపడిన విద్యుత్తు వైర్లు

**నిడదవోలు (మనసులో మాట) మే 29**



పెరవల్ మండలంలో అర్ధ రాత్రి ఈదురుగాలులతో కూడిన భారీ వర్షానికి పలు చోట్ల విద్యుత్ స్తంభాలపై చెట్లు కూలిపోయాయి. కొన్నిచోట్ల విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయి. మరి కొన్నిచోట్ల విద్యుత్ స్తంభాలపై చెట్లు పడి ప్రయాణికులకు అంతరాయం కలిగిస్తున్నాయి. దీంతో విద్యుత్ శాఖ అధికారులు శుక్రవారం యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టారు. వైర్లపై పడిన చెట్లను త్వరితగతిన తొలగించాలని కోరారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా విద్యుత్తు సేవలు అందించాలని అధికారులు వెల్లడించారు.

## ఈదురుగాలులు, భారీ వర్షలతో విద్యుత్తు అంతరాయం

- రాత్రంతా శ్రమించిన విద్యుత్తు శాఖ సిబ్బంది
- మెజారిటీ ప్రాంతాల్లో విద్యుత్తు పునరుద్ధరణ
- ఎస్ఈ కే తిలక్ కుమార్

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 29:**

తూర్పు గోదావరి జిల్లాలో గురువారం రాత్రి వీచిన తీవ్ర ఈదురు గాలులు, భారీ వర్షాల ప్రభావంతో పలు ప్రాంతాల్లో భారీ చెట్లు, హోర్డింగ్లు, ఫ్లెక్సీలు విద్యుత్తు లైన్లపై పడిపోవడంతో విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడిందని విద్యుత్తు శాఖ పర్యవేక్షక ఇంజనీరు కే తిలక్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రకృతి వైపరీత్యం కారణంగా జిల్లాలోని 33 కేవీ ఫీడర్లు 80, 11 కేవీ ఫీడర్లు 223 పరిధిలో విద్యుత్తు సరఫరా నిలిచిపోయిందన్నారు. సమాచారం అందుకున్న వెంటనే విద్యుత్తు శాఖ అప్రమత్తమై ప్రత్యేక మరమ్మత్తు బృందాలను ఏర్పాటు చేసి యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ పనులు చేపట్టిందన్నారు.విద్యుత్తు శాఖ అధికారులు, ఇంజనీర్లు, సిబ్బంది రాత్రంతా నిరంతరాయంగా శ్రమించి దెబ్బతిన్న విద్యుత్తు లైన్లు, స్తంభాలు, ఇతర పరికరాలను మరమ్మత్తు చేసి శుక్రవారం తెల్లవారు జామున 2.30గంటల నాటికి జిల్లాలోని మెజారిటీ ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాను పునరుద్ధరించి సాధారణ స్థితికి తీసుకువచ్చినట్లు తెలిపారు. మల్లేశ్వరం సబ్ స్టేషన్ పరిధిలో ఇంకా పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయని తిలక్ కుమార్ పేర్కొన్నారు.

మనసులో మాట



# కోట సత్తెమ్మ దేవతను దర్శించుకున్న మంత్రి కందుల

- **మంత్రి కందుల దుర్గేష్**

**నిడదవోలు (మనసులో మాట)మే29**

నిడదవోలు పట్టణం సమీపంలోని తిమ్మరాజపాలెంలో కొలువై ఉండి అశేష భక్తజనావళి ఇలవేల్పుగా పూజలందుకుంటున్న భక్త రక్షణామూర్తి శ్రీ కోట సత్తెమ్మ అమ్మవారిని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న మంత్రివర్యులకు ఆలయ అధికారులు, అర్చకస్వాములు మంగళవాయిద్యాల నడుమ పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి దుర్గేష్ అమ్మవారి దివ్య మంగళ స్వరూపాన్ని దర్శించుకుని, కర్పూర హారతులు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ, రాష్ట్ర ప్రజలతో పాటు నియోజకవర్గ ప్రజలంతా ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో, చల్లగా ఉండాలని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ అమ్మవారిని వేడుకున్నారు. దర్శనానంతరం ఆలయ మండపంలో వేద పండితులు మంత్రి కందుల దుర్గేష్‌కు పవిత్ర వేదాశీర్వచనం అందజేశారు. ఆలయ అధికారులు అమ్మవారి శేషవస్త్రం కప్పి, పవిత్ర తీర్థప్రసాదాలను అత్యంత గౌరవపూర్వకంగా బహూకరించారు. అమ్మవారి దివ్య దర్శన భాగ్యం కలగడం, వేద పండితుల ఆశీస్సులు అందుకోవడం పట్ల మంత్రి దుర్గేష్ తన భక్తిపూర్వక ఆనందాన్ని వ్యక్తపరిచారు.

## కోనసీమ జిల్లా సొసైటీ అధ్యక్షుల సమీక్షా సమావేశం

**అమలాపురం( మనసులోమాట) మే29:**

అమలాపురం పట్టణం, గండువీధి, స్వర్గీయ డాక్టర్. మెట్ల సత్య నారాయణ రావు కాపు కళ్యాణ మండపం లో కోనసీమ జిల్లా సొసైటీ అధ్యక్షుల సమీక్షా సమావేశం డి.డి.సి.బి. చైర్మన్ తుమ్మలపల్లి రామస్వామి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధులు గా అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్ బాలయోగి, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు తదితరులు వివిధ అంశాలు పై మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపి హరీష్ బాలయోగి మాట్లాడుతూ సొసైటీలు ద్వారా రైతులకు అన్ని విధాలుగా మేలు చేకూర్చే పనులు చేయాలన్నారు. కోనసిమలో ఇటీవల పలు సొసైటీ ల్లో రైతులకు తెలియకుండా తనఖా పెట్టిన పాస్ బుక్ లపై సొసైటీ సిబ్బంది సొమ్ములు కాజేసిన ఘటనలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో ఆముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, డి.సి.వో. ఎ. రాధాకృష్ణ, కొత్తపేట జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్, రామచంద్రపురం జనసేన ఇంచార్జ్, పోలిశెట్టి చంద్రశేఖర్, డి.సి.యమ్.ఎస్. చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, డి.సి.సి.బి. సీ.ఈ.ఓ. ప్రవీణ్ కుమార్, జిల్లా బీజేపీ అధ్యక్షులు అడబాల సత్యనారాయణ, కోనసీమ జిల్లా సొసైటీ అధ్యక్షులు, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రుతుక్రమంపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరం

- **మెప్మా జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ టీ కనకరాజు**
- **రుతుక్రమంలో పరిశుభ్రత తప్పనిసరి :ఎంహెచ్ఓ ఏ వినూత్న**

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 29:**

మహిళల్లో రుతుక్రమం గురించి ప్రతిఒక్కరికీ అవగాహన ఉండాల్సిన అవసరం ఉందని మెప్మా జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ టీ కనకరాజు అన్నారు. అంతర్జాతీయ రుతుక్రమ పరిశుభ్రత దినోత్సవాన్ని పురస్కరించుకుని మెప్మా ఆధ్వర్యంలో నగర పాలక సంస్థ కార్యాలయంలోని పీజీఆర్ఎస్ హాల్ లో మహిళా సంఘాల సభ్యులకు శుక్రవారం అవగాహన కల్పించారు. డిజిటల్ యుగంలోనూ ఋతు క్రమంపై ఉన్న అపోహలు, మూఢ నమ్మకాలు, సమాజం స్పందిస్తున్న తీరుపై ఈ సందర్భంగా ప్రాజెక్టు డైరెక్టర్ మాట్లాడారు. మానవ జాతి మనుగడకు స్త్రీ రుతుక్రమమే మూలమని.. దీనిపై ప్రతి



ఒక్కరికీ అవగాహన ఉండాలన్నారు. ఎంహెచ్ఓ ఏ వినూత్న మాట్లాడుతూ.. మహిళలు, బాలికలకు రుతుక్రమ సమయంలో పాటించాల్సిన పరిశుభ్రత పై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. స్త్రీలలో రుతుక్రమం అనేది సర్వసాధారణమైన విషయమని.. ప్రతి తల్లి ఇంట్లో మగవారికి కూడా దీనిపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే రుతుక్రమం వచ్చినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత అవగాహన కల్పించారు. పీసీఓడీ గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వంటి సమస్యలు పెరగడానికి రుతు పరిశుభ్రత లోపమే కారణమని తెలిపారు. ఈ సమయంలో శానిటరీ ప్యాడ్స్, మెన్స్ట్రల్ కప్స్ వంటి పరిశుభ్రమైన వస్తువులను ఉపయోగించడం, పరిశుభ్రత పాటించడం ద్వారా అనేక గర్భాశయ వ్యాధులను, ఇన్ఫెక్షన్లను నివారించవచ్చన్నారు. అలాగే పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాలలో మహిళలు, బాలికలకు సురక్షితమైన, పరిశుభ్రమైన వాష్‌రూమ్‌లు అందుబాటులో ఉండేలా నగర పాలక సంస్థ ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నట్లు ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం మహిళలకు శానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సెక్రటరీ జీ శైలజవల్లి, టెక్నికల్ ఎక్స్ పర్ట్స్ శ్రీదేవి, సీఎంఎం రామలక్ష్మి, డాక్టర్ ప్రసన్న (గైనకాలజిస్ట్), మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్లు, రిసోర్స్ పర్సన్స్, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



## భూ రీ సర్వేలో రైతులకు ఈ కేవైసీ తప్పనిసరి అసిస్టెంట్ ఏడీ ప్రభాకర్

**అయినవిల్లి( మనసులో మాట) మే 29 :**



ప్రస్తుతం అయినవిల్లి మండలంలో జరుగుతున్న భూములకు సంబంధించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ల్యాండ్ అండ్ సర్వే రికార్డ్స్ అసిస్టెంట్ కమిషనర్ కే ప్రభాకర్ అన్నారు. శుక్రవారం అయినవిల్లి మండలం అయినవిల్లి గ్రామంలో భూ సర్వే ప్రక్రియను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో 276 గ్రామాల్లో రీ సర్వే పనులు జరుగాయని ప్రస్తుతం ఆఖరు 5వ ఫేస్ లో 40 గ్రామాల్లో భూ రీసర్వే పనులు జరుగుతున్నాయన్నారు. ఈ రీసర్వే లో భూములు కొనుగోలు చేసుకున్నవారు,పూర్వపు భూములకు సంబంధించి,చనిపోయిన వారు భూములకు సంబంధించి మ్యుటేషన్లు ఖచ్చితంగా చేయించుకోవాలన్నారు. ఒక వేల మ్యూటేషన్లు చేయించుకోక పోతే ఆభూములకు సంబంధించి వారికి కొత్త పాస్ పుస్తకాలు రావని పలు భూసమస్యలు తలెత్తుతాయన్నారు. రీసర్వే లో ఒక రైతుకు సంబంధించిన భూమి పక్క రైతుభూమిలో ఒక 10 సెంట్లు భూమి కలిసిపోతే ఆ పక్క రైతు సమ్మతితో ఆభూమి పక్కరైతుకు ఇస్తానంటే ఈ రీసర్వే లో ఆభూమిని సరిచేయడం జరుగుతుందని లేని పక్షంలో ఆ భూమిని డిస్పూట్లో పెట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిటి సుబ్రహ్మణ్యం,మండల సర్వేయర్ ఉమా,విఆర్ఓ పట్టే నాగేశ్వరరావు రైతులు పాల్గొన్నారు.

## సేవే మార్గం.. స్మృతే ప్రేరణ

**పాలచర్ల అనంతలక్ష్మి స్మృత్యర్థం సేవే పరమావధిగా మజ్జిగ పంపిణీ**

- **శాశ్వత చలివేంద్రం ప్రారంభించిన పాలచర్ల నాగేంద్ర చౌదరి**

**జగ్గంపేట (మనసులో మాట) మే 29**



పాలచర్ల అనంతలక్ష్మి జ్ఞాపకాలను సేవా సౌరభాలుగా మార్చుతూ, సమాజ హితమే ధ్యేయంగా మా నాయకుడు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేస్తున్న ఆధ్యాత్మిక సామాజిక సేవా కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకుని మోహన్ సాయి కృష్ణ రెసిడెన్సీ వద్ద మానవీయ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యుడు పాలచర్ల నాగేంద్ర చౌదరి తెలియజేశారు. భానుడి భగభగలతో అలమటిస్తున్న పాఠశాల విద్యార్థులు, ప్రయాణికులు, స్థానిక ప్రజల దాహార్తిని తీర్చేందుకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఎండల తీవ్రత నుండి ప్రజలకు శాశ్వత ఉపశమనం కల్పించే సంకల్పంతో, 365 రోజులు అందుబాటులో ఉండేలా శీతల ఫిల్టర్ వాటర్‌తో కూడిన చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. మాతృదేవోభవ అనే భావనను సజీవంగా నిలుపుతూ, అమ్మ జ్ఞాపకాలను సేవ రూపంలో కొనసాగించడం జీవితకాల బాధ్యత. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలతో ప్రజలకు చేరువవుతాం అని నాగేంద్ర చౌదరి తెలియజేశారు.

# బీజేపీ 'జనతా వారధి'

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 29:**

భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆధ్వర్యంలో జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కార వేదికగా ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'జనతా వారధి' కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనపర్తి ఎమ్మెల్యే నల్లమల్లి రామకృష్ణారెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పింకి నాగేంద్ర హాజరై, ప్రజల నుండి నేరుగా అర్జీలను స్వీకరించారు.



ఈ సందర్భంగా నియోజకవర్గ, జిల్లా పరిధిలోని పలువురు తమ పరిధిలోని ప్రధాన సమస్యలను ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. గ్రామీణ ప్రాంతాలకు రవాణా సౌకర్యాన్ని మెరుగుపరిచేందుకు కొత్త ఆర్టీసీ బస్సు ప్రారంభించాలని ప్రజలు కోరారు. స్థానిక ప్రాంతాల్లో అస్తవ్యస్తంగా ఉన్న డ్రెయినేజీ వ్యవస్థను ఆధునీరించి, పారిశుద్ధ్య లోపాన్ని నివారించాలని విన్నవించారు. అర్హులైన వారికి పెన్షన్ల మంజూరు, ఇతర వ్యక్తిగత, రెవెన్యూ సమస్యలపై పలువురు అర్జీలు సమర్పించారు. ప్రజల నుండి అందిన అర్జీలపై ఎమ్మెల్యే నల్లమల్లి రామకృష్ణారెడ్డి తక్షణమే స్పందించారు. కార్యక్రమ వేదిక నుండే సంబంధిత శాఖల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, సమస్యల తీవ్రతను వివరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వీలైనంత త్వరగా, కాలపరిమితిలోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ 'జనతా వారధి' కార్యక్రమంలో బీజేపీ జిల్లా జనరల్ సెక్రెటరీ, జనతా వారధి కన్వీనర్ ఎంఎస్ఆర్కే రాజు , జిల్లా కార్యదర్శి, జనతా వారధి కోకన్వీనర్ స్వామి సూర్య కిరణ్, వై మీనాక్షి, ఎం సుబ్బలక్ష్మి, జిల్లా, మండల స్థాయి బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని తమ సమస్యలను ప్రజాప్రతినిధుల దృష్టికి తెచ్చారు.



# విద్యతోనే వికాసం

- బాలికల భవిష్యత్తుకు దారి చూపిన శిక్షణ తరగతులు : సిడిపిఓ పూర్ణిమ

**జగ్గంపేట (మనసులో మాట) మే 29**

స్థానిక శెట్టి బలిజ పేట రామాలయం, కిషోరి వికాసం వేసవి శిక్షణ తరగతులలో భాగంగా శుక్రవారం "విద్య యొక్క ప్రాముఖ్యత జీవిత లక్ష్యాల ఎంపిక" అనే అంశంపై అవగాహన కార్యక్రమం జరిగింది.ఐసిడిఎస్ సీడీపీఓ పూర్ణిమ నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా బాలల పరిరక్షణ అధికారి సిహెచ్. వెంకట్రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్య అంటే పుస్తకాలు చదవడం, పరీక్షల్లో మార్కులు తెచ్చుకోవడం మాత్రమే కాదు అని తెలిపారు. మంచి చెడు విచక్షణ కలిగించే జ్ఞానం, ఆలోచనలను పదును పెట్టే శక్తి, సమాజంలో గౌరవంగా బతికే దారి విద్య ఇస్తుంది. విద్య మనిషిని మనిషిగా తీర్చిదిద్దుతుంది. కుటుంబం ఎదగడానికి, గ్రామం అభివృద్ధి చెందడానికి, దేశం ముందుకు నడవడానికి విద్యే పునాది. అందుకే పెద్దలు "విద్యే శక్తి" అని చెప్పారని గుర్తు చేశారు.అంతేకాకుండా బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలపై బాలికలకు వివరంగా అవగాహన కల్పించారు. చిన్న వయసులో పెళ్లి చేస్తే చదువు ఆగిపోతుందని, ఆరోగ్యం దెబ్బతింటుందని, భవిష్యత్తు చీకటిమయం అవుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సునీత, మహిళా పోలీస్, ఎమ్‌ఎల్‌హెచ్‌పి, ఏఎన్ఎమ్, ఆశ, విఓఎ, అంగన్‌వాడీ ఆయాలు, పెద్ద సంఖ్యలో బాల బాలికలు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ విజేత తాళ్లరేవు

- సామ్యూల్ సాగర్, లక్ష్మణరావులచే ట్రోఫీ బహూకరణ

**తాళ్లరేవు (మనసులో మాట) మే 29:**

క్రీడలు మానసికోల్లాసానికి ఎంతగానో దోహదపడతాయని, విద్యార్థినీ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని జడ్పీటీసీ సభ్యులు దొమ్మేటి సామ్యూల్ సాగర్. రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ టేకుమూడి లక్ష్మణరావులు తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యువ క్రీడాకారుడు దివంగత పువ్వల ప్రసాద్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి వారు ముఖ్య "అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ విజేతగా నిలిచిన తాళ్లరేవు జట్టు, ద్వితీయ స్థానం సాధించిన పటవల్ జట్టు సభ్యులకు రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ టేకుమూడి లక్ష్మణరావుతో కలిసి ట్రోఫీలను అందజేసారు. ఈ కార్యక్రమంలో వెంటపల్లి నూకరాజు, చిట్టూరి చలపతి, దెయ్యాల జానీ, విత్తనాల కరిమలస్వామి తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా నైపుణ్యాభివృద్ధి కార్యాచరణ ప్రణాళిక పై ఇండస్ట్రీ మీట్ నిర్వహణ

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 29:**

జిల్లాలో పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను రూపొందించి, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా జిల్లా నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం కలెక్టరేట్ పీజీఆర్ఎస్ హాల్‌లో ఇండస్ట్రీ మీట్ నిర్వహించినట్లు జిల్లా ఉపాధి, నైపుణ్యాభివృద్ధి శిక్షణ అధికారిణి సీహెచ్ శిరీష తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని వివిధ రంగాలకు చెందిన 25కు పైగా పరిశ్రమల హెచ్‌ఆర్ ప్రతినిధులు, యాజమాన్య ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా సిహెచ్ శిరీష మాట్లాడుతూ పరిశ్రమలు కోరుకునే నైపుణ్యాలకు అనుగుణంగా విద్యార్థులు, నిరుద్యోగ యువతను తీర్చిదిద్దేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఐటీఐ విద్యార్థులకు ఉపయోగపడే విధంగా మల్టీ స్కిల్ కోర్సులను ప్రవేశపెట్టే అంశంపై కూడా ఆలోచన జరుగుతోందన్నారు. విద్యార్థులు కేవలం విద్యార్హతలతో కాకుండా పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకుంటే సులభంగా ఉపాధి అవకాశాలు పొందగలరని, స్వావలంబన సాధించగలరని ఆమె వివరించారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి




వీడీజీ మురళి మాట్లాడుతూ జిల్లా నైపుణ్యాభివృద్ధి కార్యాచరణ ప్రణాళిక అమలులో భాగంగా పరిశ్రమలతో సమన్వయాన్ని మరింత బలోపేతం చేస్తున్నామని తెలిపారు. పరిశ్రమలకు అవసరమైన నిర్దిష్ట ఉద్యోగ పాత్రలు, మానవ వనరుల అవసరాలు, నైపుణ్య లోటు ఉన్న రంగాలను గుర్తించి, వాటికి అనుగుణంగా శిక్షణ కార్యక్రమాలను రూపొందించటం ద్వారా యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించవచ్చన్నారు. భవిష్యత్తు పరిశ్రమల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను జిల్లా స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ జిల్లాలో కెరీర్ మార్గదర్శకత్వ కార్యక్రమాలను మరింత విస్తరించి యువతకు ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. నేషనల్ అకాడెమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ (ఎన్ఏసీ) సహాయ సంచాలకుడు రాజు మాట్లాడుతూ నిర్మాణ రంగంలో నైపుణ్యంతో కూడిన మానవ వనరులకు మంచి డిమాండు ఉందని, తగిన శిక్షణతో యువతకు విస్తృత అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ సునీల్ మాట్లాడుతూ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులకు ప్రాక్టికల్ ఆధారిత శిక్షణ అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.పారిశ్రామికవేత్తలు మాట్లాడుతూ పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అభిప్రాయపడ్డారు. ఠాగూర్ ల్యాబొరేటరీస్ ప్రతినిధి బీజీ సుమన్ మాట్లాడుతూ ఫార్మా రంగంలో నైపుణ్యం కలిగిన సిబ్బందికి అధిక డిమాండు ఉందని తెలిపారు ఈ సమావేశంలో ఉద్యోగాలు జిల్లా మేనేజర్ (జేడీఎం), కిరణ్ , నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ (ఎన్ఏసీ) సహాయ సంచాలకుడు రాజు, ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ సునీల్, ఠాగూర్ లాబొరేషన్ నుంచి బీజీ సుమన్ (హెచ్‌ఆర్ మేనేజర్), విజన్ డ్రగ్స్ నుంచి జీ రాంబాబు (మేనేజర్ హెచ్‌ఆర్), దినేష్ ఇండస్ట్రీ నుంచి కే హరీష్ సింగ్ (మేనేజర్), తారక ఫర్నిచర్ నుంచి వీటీ సురేంద్ర (ప్రొప్రైటర్), జెమ్మి చార్కోల్ నుంచి జెమ్మి సుజోర్నో, ఎఫ్‌బీ అగ్రో ఇండస్ట్రీస్ లిమిటెడ్ నుంచి తిత్తరి కృష్ణ, శ్రీ అమ్మిరెడ్డి ఆయిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ నుంచి వీఎస్ గుప్తా, ఏపీ పేపర్ లిమిటెడ్ నుంచి వీ అఖిల్ (అధికారి), కళా క్రియేషన్స్ సర్వీసెస్ నుంచి డీ ప్రభాకరరావు (కాంట్రాక్టర్) తదితరులు పాల్గొన్నారు.

# పరిష్కారం కాని సమస్య అంటూ ఏదీ ఉండదు..

- ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి
- రెండవ వారం ప్రత్యేక పీజీఆర్ఎస్‌లో 34 అర్జీలు స్వీకరణ
- జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 29:**

పరిష్కారం కానీ సమస్య అంటూ ఏదీ ఉండదని, ప్రతి సమస్యకు ఎక్కడో ఒకచోట పరిష్కారం లభించే అవకాశం ఉంటుందని తూర్పు గోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ అన్నారు. ఆ దిశగా అధికారులు పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని జేసీ సూచించారు. తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి రెండవ వారం ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పుడి వెంకటేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్జీని క్షేత్ర స్థాయిలో పరిశీలించి, సంబంధిత శాఖల సమన్వయంతో త్వరితగతిన పరిష్కారం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు వివిధ సమస్యలతో కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రాకుండా స్థానిక స్థాయిలోనే పరిష్కారం చూపించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. పరిష్కారం కాని అర్జీల విషయంలో సంబంధిత కారణాలను రాతపూర్వకంగా తెలియజేయాలని, ప్రజలకు స్పష్టత ఇవ్వడం ద్వారా పారదర్శకత పెరుగుతుందన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాలు, ఆర్డీవో కార్యాలయాలు, కలెక్టరేట్, కొన్ని సందర్భాల్లో మంగళగిరిలోని పార్టీ కార్యాలయాల వరకు వెళ్లాల్సిన పరిస్థితులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజా ఫిర్యాదులు పూర్తి స్థాయిలో పరిష్కారం కావాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్దేశ్యమన్నారు.

ప్రతి అర్జీని క్షేత్ర స్థాయిలో పరిశీలించి సత్వర పరిష్కారం చూపించాలని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అధికారులను కోరారు. సమస్యలపై పూర్తి అవగాహన లేకుండా కేవలం ఎండారస్‌మెంట్ ఇవ్వడం వల్ల ప్రజలకు ప్రయోజనం ఉండదని అన్నారు. డ్రెయినేజీ, రెవెన్యూ వంటి సమస్యలను నేరుగా క్షేత్ర స్థాయిలో పరిశీలించడం ద్వారా వేగంగా పరిష్కరించే అవకాశం ఉంటుందని తెలిపారు. మొదటి వారంలో 70 అర్జీలు స్వీకరించగా వాటికి నోటీసులు జారీ



చేసినట్లు, కొన్ని సమస్యలు పరిశీలన దశలో ఉండగా మరికొన్ని సంబంధిత శాఖల నివేదికల కోసం ఎదురు చూస్తున్నట్లు తెలిపారు. ఈ వారం కొత్తగా 34 అర్జీలు స్వీకరించినట్లు వెల్లడించారు. మూడవ వారం పీజీఆర్ఎస్ నాటికి 100 శాతం పరిష్కారం చూపాలని కోరారు. ఆర్డీవో కే ఆనందరావు మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయి ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమం ద్వారా ప్రజలకు స్థానిక స్థాయిలోనే పరిష్కారం అందించేలా అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో క్షేత్ర స్థాయి అధికారుల పాత్ర అత్యంత కీలకమని, ప్రతి అర్జీపై సమగ్ర పరిశీలన నిర్వహించి నివేదికలు సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డెవలప్‌మెంట్ అధికారి కే రత్న కుమారి, ఏపీడీ (డ్వామా) రామ ప్రసాద్, తహశీల్దార్లు డీ దుర్గా ప్రసాద్, ఎం మెరికమ్మ, లక్ష్మీ లావణ్య, ఎంపీడీవోలు, ఇతర మండల స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

# జనహితం కోరే జర్నలిస్ట్ శంకర రావు

- **పుట్టినరోజు సందర్భంగా**
- **కె 9 కాపు సంక్షేమం సంఘం సత్కారం**

**జంగారెడ్డిగూడెం - (మనసులో మాట)**

మీడియా అంటే జన హితం కోరుకోవాలని జర్నలిస్ట్ లలో ఆ కోవకు చెందిన సీనియర్ పాత్రి కేయుడు కే ఎస్ శంకరరావు అని రోటరీ మాజీ అసిస్టెంట్ గవర్నర్ తెలుగు దేశం పార్టీ యువ నేత, కె 9,గౌరవ అధ్యక్షులు దాకారపు కృష్ణ అన్నారు. స్థానిక వారాహీ మూవీ కార్యాలయం లో శంకర రావు పుట్టినరోజు వేడుకలు శుక్రవారం కె 9 కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగాయి.నాయకులు ఆయన్ను ఘనంగా సత్కరించి ముడున్నర దశాబ్దాల నుండి ఆయనపాత్రి కేయుడు గా అందిస్తన్న సేవలు కొని యాడారు. ఈ సందర్భంగా దాకారపు కృష్ణ మాట్లా డుతూ ఈ ప్రాంతం లో మోస్ట్ సీనియర్ జర్నలిస్ట్ అయిన శంకర రావు నిబద్ధత తో నిజాలు రాస్తూ వివిధ పత్రికల్లో పనిజేసి గుర్తింపు పొందారని కొ నియాడారు. జిల్లా స్టాఫ్ రిపోర్టర్,బ్యూరో ఇంచార్జి గా జర్నలిస్ట్ సంఘ నేతగా సేవలు అందించారని పేర్కొన్నారు. ప్రస్తుతం స్వస్థలం జంగారెడ్డిగూడెం లో 'ఆంధ్ర ప్రభ ప్రతినిధిగా పని జేస్తున్నారని కృష్ణ అన్నారు. సామాజిక బాధ్యత కలిగిన వ్యక్తి గా ఆయన కె 9అసోసియేషన్ లో మీడియా చైర్మన్ గా ప్రతిభా వంత మైన రీతిలో సేవలు అందిస్తూ సంస్థ కు గుర్తింపు తెచ్చారని ప్రశంసించ్చారు. తక్కువ సమయం లో కె9 సేవలు ప్రజలకు తెలిసాయంటే మీడియా ద్వారా నే అని అభినందనలు తెలిపారు.

**కార్యదర్శి శీలం కృష్ణం రాజు పెళ్లి రోజు వేడుకలు..**

ఈ కార్యక్రమం లోభాగం గానే కె 9 కార్యదర్శి శీలం కృష్ణం రాజు దంపతుల పెళ్లి రోజు వేడుకలు నిర్వహించారు.కృష్ణం రాజు దంపతులను నూతన వస్త్రాలతో కె 9సభ్యులు సత్కరించారు.కాగా కె 9సభ్యులు ఎవరైనా ఈ తరహాలోనే అభినందనలు తెలియజేస్తున్నామని కార్యక్రమం లో కోశాధి కారి పి మోహన్ పేర్కొన్నారు. లో గౌరవ సలహాదారు తెదేపా జిల్లా ఉపాధ్య క్షుడు రావూరి కృష్ణ, కె 9ప్రతి నిధులు గణిత ఆనంద్ ప్రసాద్, ఆకుల ఏసు, సింగ వరపు లక్ష్మి, ఉద్ధండం ఏసు బాబు పారేపల్లి పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అనన్య డైరెక్టర్ బి ప్రసాద్ రాజు, కో డైరెక్టర్ వాసు శుభాకాంక్షలు తెలిపారు.

**మద్ది అంజన్న సన్నిధి లో శంకర రావుకు మీడియా సభ్యులసత్కారం**

సీనియర్ జర్నలిస్ట్ గా ఏజెన్సీ మెట్ట ప్రాంతాలలో



గుర్తింపు పొందిన ఈ ప్రాంతం అభివృద్ధి కోసం ఆరాట పడే కే ఎస్ శంకర రావు మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని పలువురు ప్రముఖులు,జ ర్నలిస్ట్ లు కోరారు.

మద్ది స్వామి నూతనపాలక వర్గం ప్రమాణ స్వీకారం సమాచారం ఇవడం కోసం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో శంక్రరావు పు ట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ముందు గా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలీజేశారు.మద్ది దేవస్థానంకు కాబోయే అధ్యక్షుడు రాజాన పండు, ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచన కర్త ఈ మని శశి కుమార్ సీనియర్ జర్నలిస్ట్ కెవి రమణా రావు, పి ఎన్వి రామారావు, కే రవికిరణ్,మధ్యాహ్నపు శ్రీ నివాస్ కలపాలచందు,పరసా సోదరులు కలపాల శ్రీనివాస్,నాగరాజు బండారు శ్రీనివాస్, ఉప్పల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు. మద్ది ఆలయం ప్రధాన అర్చకులు వేదాంతం వెంకటా చార్యులు వేదాశీస్సులు అందించారు.

# టీడీపీ నేత ముసిరెడ్డి జన్మదినోత్సవం

**ఎంఎన్ఆర్ యూత్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు**

**జగ్గంపేట (మనసులో మాట) మే 29**



జగ్గంపేట మండలం కాట్రావులపల్లి టీడీపీ అధ్యక్షుడు సామాజిక సేవకుడు ముసిరెడ్డి నాగేశ్వరరావు పుట్టినరోజును ఎంఎన్ఆర్ యూత్ సేవా కార్యక్రమాలతో స్ఫూర్తిదాయకంగా నిర్వహించింది. జగ్గంపేట ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ వద్ద 500 మంది నిరుపేదలకు అన్నదానం చేశారు. పేదల మధ్య కేక్ కట్ చేసి, వారి ఆశీస్సులు అందుకున్నారు. కార్యక్రమం మొత్తం ఆడంబరాలకు దూరంగా, సేవే పరమావధిగా సాగింది.ఎంఎన్ఆర్ ప్రతినిధులు బిక్కిన బాబి, కాకరపల్లి కామేష్ మాట్లాడుతూ, నాగేశ్వరరావు నిత్యం ప్రజా సమస్యలపై స్పందిస్తాడని తెలిపారు. ఉదయం లేచింది మొదలు గ్రామంలో ఎవరికి కష్టం వచ్చినా తానే ముందుంటాడని చెప్పారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ సహకారంతో కార్యకర్తలకు అండగా నిలుస్తూ, సిమెంట్ రోడ్లు, త్రాగునీరు, మౌలిక వసతులపై నిరంతరం కృషి చేస్తున్నాడని వివరించారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న నాగేశ్వరరావు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో ఎంఎన్ఆర్ యూత్ సభ్యులు, నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# న్యాయం అడిగితే హౌస్ అరెస్టు తగదు

- **బీసీ ప్రజా సంక్షేమ సంఘం అధ్యక్షుడు వాసంశెట్టి**

**కాకినాడ (మనసులో మాట) మే 29**

న్యాయం చేయాలని అడిగితే హౌస్ అరెస్ట్ చేయడం తగదని తాము ఎటువంటి విధ్వంసం చేసే వాళ్ళు కామని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బీసీ ప్రజా సంక్షేమ సంఘం అధ్యక్షుడు వాసంశెట్టి రాజేశ్వరరావు శుక్రవారం ఆవేదన వ్యక్తం చేశారు. కాకినాడ నూకాలమ్మ గుడి వద్ద ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేరిన ఒక వ్యక్తి మృతి చెందాడని వారి కుటుంబానికి న్యాయం చేయాలని తాము డిమాండ్ చేశామన్నారు. సంఘీయులు మృతి చెందిన వ్యక్తికి న్యాయం చేయాలని శుక్రవారం ఆసుపత్రికి తరలించి రావాలని పిలుపు ఇచ్చినట్లు వాసంశెట్టి చెప్పారు. ఈ సందర్భంగా ఇంద్రపాలెం లోని ఆయన నివాసం వద్ద వాసంశెట్టి మాట్లాడుతూ శుక్రవారం ఆసుపత్రి వద్దకు బయలుదేరిన పోలీసులు వచ్చి హౌస్ అరెస్ట్ చేయడం తగదన్నారు.

మృతుడు పిల్లి నానికి ఇద్దరు పిల్లలు భార్య గర్భంతో ఉందన్నారు. బీసీలకు న్యాయం చేస్తామని బీసీలు బాక్ బోన్ అని పార్టీలు హామీలు ఇచ్చి గద్దెనెక్కుతున్నాయని తర్వాత వారిని అణిచి వేస్తున్నాయని వాసంశెట్టి అసహనం వ్యక్తం చేశారు. తమను ఆసుపత్రి వద్దకు వెళ్లకుండా అడ్డుకున్నా, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ఆయన సూచించారు. పిల్లి నాని కుటుంబానికి ఆసుపత్రి యాజమాన్యం, ప్రభుత్వం కలసి న్యాయం చేసి వారి పిల్లలను కుటుంబాన్ని ఆదుకోవాలని రాజేశ్వరరావు డిమాండ్ చేసారు .ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు పితాని రాజకుమారి కట్టా విజయరాజు ఎస్టి గిరిజన ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు మానుకూర రామకృష్ణ తాళ్లూరు శ్రీనివాస్ బత్తిన అర్జున కొప్పిశెట్టి తాతాజీ వాసంశెట్టి వెంకట రమణ, సోమేశ్ తదితరులు పాల్గొన్నారు.




# మొక్కజొన్న రైతులకు న్యాయం చేయాలని సిపిఐ డిమాండ్

**చింతలపూడి( మనసులో మాట) మే 29:**

మొక్కజొన్న పంట పండించి ప్రభుత్వం కొనుగోలు చేయనందున నష్టపోయిన రైతులకు ఎకరానికి 20వేల నష్టపరిహారం ఇవ్వాలని ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి దొంత.కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చింతలపూడి లోని సిపిఐ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రైతాంగ సమస్యల పరిష్కారం కోసం జూన్ ఒకటో తేదీన కలెక్టరేట్ల వద్ద జరిగే ధర్నా కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అనేక రైతాంగ సమస్యలపై ఇబ్బందులు పడుతుందని ముఖ్యంగా మొక్కజొన్నలు పండించిన రైతుల పరిస్థితి దీనంగా తయారైందని ఈ మొక్కజొన్నలను ప్రభుత్వం కొనుగోలు చేయలేకపోవడం వలన ప్రతి ఒక్క రైతు ఎకరానికి 20000 నష్టపోయారని వీరికి తక్షణం ప్రభుత్వం వీరికి ఇది ఇప్పించాలని అదేవిధంగా ఖరీఫ్ సీజన్ లో రైతులకు కౌలు రైతులకు కావలసిన విత్తనాలను పచ్చిరొట్ట విత్తనాలను 90% సబ్సిడీతో ప్రభుత్వం అందించాలని నకిలీ విత్తనాలను అరికట్టాలని ఎరువుల ధరలను అరికట్టాలని వ్యవసాయానికి అవసరమైన పెట్రోల్ డీజిల్ ధరలను ప్రారంభ ధరలకే ఇవ్వాలని బ్లాక్ మార్కెట్ అరికట్టాలని అదేవిధంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని 20వేల నుంచి 50 వేలకు పెంచాలని అన్నదాత సుఖీభవ పథకాన్ని భూమిలేని కౌలు రైతులకు వర్తింపజేయాలని స్కేల ఆఫ్ ఫైనాన్స్ రేటు పెంచి బ్యాంకు నుంచి మూడు లక్షల వరకు ఎటువంటి షూరిటీ లేని రుణాలు అందించాలని వ్యవసాయ యంత్రాలను పూర్తి సబ్సిడీతో ఇవ్వాలని కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఈ డిమాండ్లతో జూన్ ఒకటి న కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు తక్కిలపాటి ప్రసాదరావు, తాడిగడప. మాణిక్యాలరావు, కలగొట్ల. చెన్నయ్య, దొంత.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు

- **యువత గంజాయి, మత్తు పదార్థాలకు బానిసలు అవ్వద్దు**
- **ఎటపాక సర్కిల్ సిఐ వి. కృష్ణ**

**ఎటపాక( మనసులో మాట) మే 29 :**



పోలవరం జిల్లా ఎటపాక సర్కిల్ పరిధిలోని ఎటపాక , కూనవరం వి.ఆర్. పురం మండలాలలో యువత బహిరంగ ప్రదేశాలలో మద్యపానం కానీ అసాంఘిక కార్యకలాపాలు చేపట్టి పట్టుబడిన లేదా తమ దృష్టికి వచ్చిన వారిపై తట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎటపాక సర్కిల్ ఇన్స్పెక్టర్ వి. కృష్ణ ఒ ప్రకటనలో తెలిపారు. అలాగే ప్రజలకు శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ మరియు సురక్షితమైన సామాజిక వాతావరణం కల్పించుటకు బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం పూర్తిగా నిషేధించబడినది తెలిపారు. అందువలన ఎవరైనా పార్కులు, రహదారుల పక్కన, ఖాళీ స్థలాలు, ప్రజా రవాణా ప్రాంతాలు మరియు ఇతర బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తూ గుర్తించబడిన యెడల వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడును అని అదేవిధంగా గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టుటకు పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతున్నది. అనుమానిత వ్యక్తులకు( రాపిడ్ డ్రగ్ స్క్రీనింగ్ టెస్ట్ కిట్ )ద్వారా పరీక్షలు నిర్వహిస్తామని ఆ పరీక్షల్లో గంజాయి సేవించి పాజిటివ్ వచ్చిన వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయన్నారు. ప్రజలు శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు శాఖకు సహకరించి, మత్తు పదార్థాల వినియోగానికి దూరంగా ఉండాలని ఎటపాక సర్కిల్ ఇన్స్పెక్టర్ వి. కృష్ణ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

మనసులోమాట
KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

# రెండవ రోజూ సీపీఎం ధర్నా

**కాకినాడ (మనసులో మాట) మే 29**

ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్, సెక్యూరిటీ గార్డ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం కాకినాడ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని నిరసన ధర్నా జరిగింది. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో మార్చి 6 నజరిగిన మహిళా సెక్యూరిటీ గార్డ్స్ దాడి పై జిల్లా కలెక్టర్ స్పందించాలని పూర్తిస్థాయి లో విచారణ చేయించాలని బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. ఇలాంటి దాడులు మరలా జరగకుండా ఎఫ్ఐఆర్లో పేర్లను చేర్చాలని విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ గార్డ్స్ పై దాడులు చేయడం సిగ్గుచేటని దోషులను తక్షణమే అరెస్టు చేయాలని నినాదాలు చేయడం జరిగింది. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ జి. జి. హెచ్ లో విధులు నిర్వహిస్తున్న మహిళ సెక్యూరిటీ గార్డ్స్




పై మార్చి 6 వ తారీఖున దాడి జరిగి సుమారుగా మూడు నెలలు 3 జరుగుతుందని తక్షణమే దాడి చేసిన వారిపై చార్జిషీట్ వేసి తక్షణమే అరెస్టు చేయాలని దాడి చేసిన వారిలో ఆర్ఎంసిలో పనిచేస్తున్న సేరు దర్గా చెల్లి శివగంగా తన కుమారుడు బయటి నుంచి వచ్చిన రౌడీల పేర్లను ఎఫ్ఐఆర్లో చేర్చాలని చార్జిట్లో ఉన్న శివగంగ రంగరాయ మెడికల్ కాలేజీలో పనిచేస్తుంది తక్షణమే విధులకు చేయాలని ప్రసాద్ డిమాండ్ చేశారు.

ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి అంటేనే పేద ప్రజల ఆసుపత్రిని సుమారు రోజుకు మూడు వేలకు పైనే వైద్య సేవల నిమిత్తం ఆస్పత్రికి వస్తూ ఉంటారని,



అటువంటి వారందరూ చూస్తుండగానే రామలక్ష్మి, రాజుల పై దాడి జరిగిందని, ప్రశాంతంగా ఉండే ఆసుపత్రిలో ఇలాంటి గొడవలు సృష్టిస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని, మహిళలపై జరిగే దాడులను అరికట్టాలని ఆయన అన్నారు. ధర్నా అనంతరం డిఆర్ఓ కి వినతిపత్రం అందజేయడం జరిగిందని, ఎస్సీ ఎస్టీ కేసును పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయాలని డి.ఎస్.పి ని కలిసి సమస్యను వివరించామని ఎఫ్ఐఆర్లో నమోదు కాని పేర్లు చేర్చామని కోరడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎన్. అనిల్ కుమార్ మధు కాటూరి రాజు శ్రీవల్లి లోవ వెన్నకోటి శ్రీదేవి వి శ్రీనివాస్ డి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## అక్షయ ఆరాధ్య ఫౌండేషన్ వీల్ చైర్ పంపిణీ

**రాజోలు మే 29, మనసులోమాట:**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు మండలం పొదలాడ గ్రామం జగనన్న కాలనీకి చెందిన కోట్ల నాగలక్ష్మి తీవ్ర ఆరోగ్యంతో బాధపడుతుంది. ఆమెకు అక్షయ ఆరాధ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం వీల్ చైర్ అందించారు. కోట్ల శ్రీనివాస్ కుమార్తె, కోట్ల నాగలక్ష్మి కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో, కంటి చూపు కోల్పోయి, రెండు కాళ్ళు చచ్చుబడి ఉన్న ఆమెకు స్థానిక పాస్టర్ తెన్నేటి బర్నబాస్ హ్యూమానిటీ హార్ట్స్ ఫౌండేషన్ సభ్యులు తాడి సహదేవ్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆమెకు వీల్ చైర్ ఏర్పాటు చేసి అందించారు. ఈ కార్యక్రములో ఫౌండేషన్ సభ్యులు పాస్టర్ అదృష్ట రావు,కంబాల చంద్రరావు, కొల్లాబత్తుల సతీష్, జిల్లెళ్ళ ఉదయ్ కిరణ్, రాజారావు, పాల్గొన్నారు. తనకు వీల్ చైర్ అందించి ఫౌండేషన్‌వారికి కోట్లనాగలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు.

## మహానాడులో అర్ధవంతమైన చర్చలు ఎక్కడ జరిగాయి...?

**కాకినాడ (మనసులో మాట) మే 29**



బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి లక్ష్యంగా ఆనాడు ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ మహానాడు వేదికలో ఆత్మస్తుతి పరనింద తప్ప అర్ధవంతమైన చర్చలు జరుగలేదని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తాటిపాక మధు శుక్రవారం అన్నారు . రాష్ట్ర అభివృద్ధికి సంబంధంచిన చర్చలు చర్యలు సూచనలు తీర్మానాలు లేవని వారి సొంత డబ్బా లేదా ప్రతిపక్షాలపై విమర్శలు తప్ప రాష్ట్రంలో ప్రజలకు ఉపయోగపడే కేజీ బేసిన్ చమురు నిక్షేపాలతో సహా రాష్ట్రము లో అనేక అంశాలు ఉన్న వాటిపై చర్చ జరగ లేదన్నారు. నేడు అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం మహానాడు లో ఏదో చర్చిస్తారని ప్రజలు ఆశ తో ఎదురు చూశారని అలాంటి దిశగా చర్చలు లేవని ఆయన తీవ్రంగా విమర్శించారు . రాష్ట్ర భవిష్యత్తు గూర్చి యువత కార్మికుల ప్రయోజనాల కోసం వాటిపై స్పష్టత ఎక్కడ కనుచుపు మేరలో కనిపించలేదని ఏద్దేవా చేసారు. రాష్ట్రానికి సంజీవని లాంటి ప్రత్యేక హోదా సాధన కోసం మహానాడు లో ఏమైనా బలమైన తీర్మానం ఎక్కడైనా చేసారా అని ఆయన టీ డి పి శ్రేణులకు సూటీ గా ప్రశ్నించారు. కార్మికుల రెగ్యులరైజేషన్ హామీ ఏమైందని అన్నారు.

సంవత్సరాలుగా నమ్ముకుని ఉన్న కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన స్పష్టమైన తీర్మానం ఏదన్నారు. జిల్లాల సమగ్రాభివృద్ధి రోడ్‌మ్యాప్ ఏక్కడని ప్రశ్నించారు. కేవలం కొన్ని ప్రాంతాలకే పరిమితం కాకుండా అన్ని జిల్లాల సమగ్రాభివృద్ధికి వేసిన ప్రణాళికాబద్ధమైన తీర్మానం వారు నిర్వహించిన మహానాడు లో ప్రవేశపెట్టిన దాఖాలు ఎక్కడైనా చేసారా అని ప్రశ్నించారు . ఉద్యోగ భద్రత నిరుద్యోగ నిర్మూలన ఎక్కడ ? లక్షలాది మంది యువత ఎదురు చూస్తున్న నిరుద్యోగ భృతి మాట ఏమిటీ అని నిలదీశారు. ప్రైవేట్ ప్రభుత్వ రంగాల్లో ఉద్యోగ భద్రత కల్పించే తీర్మానం ఎవ్వరైనా చేసారా అన్నారు. ఈ విషయాల పై ముఖ్య మంత్రి చంద్రబాబు ఒక్కసారి ఆలోచించండి అంటూ తాటిపాక మధు అన్నారు.

## నేడు ఆర్కెస్ట్రా పితామహుడు గంగాధరం మాస్టర్ పేరిట స్వరార్చన

**కాకినాడ (మనసులో మాట) మే 29**



ఆర్కెస్ట్రా పితామహుడుగా ఉమ్మడి తెలుగు రాష్ట్ర వ్యాప్తంగా పేరెన్నికగన్న దివంగత పెద్దిరెడ్డి గంగాధరం మాస్టర్ 88వ జయంతి పురస్కరించుకుని స్వరార్చన కార్యక్రమం ఈనెల 30వ తేదీ శనివారం సాయంత్రం స్థానిక సినిమా రోడ్డు సూర్య కళా మందిరం లో నిర్వహిన్నారు. దేశ విదేశాల్లో వేలాదిగా సంగీత విభావరి కార్యక్రమాలు నిర్వహించిన ఘనత గంగాధర్ మాస్టర్ దే. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తొలిసారిగా 1955లో ఆర్కెస్ట్రాను స్థాపించారు.గంగాధర్ మాస్టారు అప్పటి తూర్పుగోదావరి జిల్లాలోని ద్రాక్షారామం సమీపంలోని హసన్ బాద్ గ్రామంలో 1937లో జన్మించారు. సంగీతం పై ఉన్న మక్కువతో చించినాడ సన్యాసిరావు వద్ద కర్ణాటక సంగీతం, ఆకుల నరసింహారావు వద్ద హిందుస్థాని సంగీతం, హార్మోని నేర్చుకున్నారు.

ఆంధ్ర రాష్ట్రం లో మొట్ట మొదటిసారి ఐదుగురి సభ్యులతో తొలి ఆర్కెస్ట్రాన్ని ప్రారంభించి ఏటా వందలకు పైగా వివిధ రాష్ట్రాలు, దేశ విదేశాల్లో ప్రదర్శనలు ఇచ్చారు. సుప్రసిద్ధ గాయని గాయకులు బాలసుబ్రమణ్యం, ఏసుదాసు,ఎస్పీ శైలజ సహా ప్రముఖ సినీ గాయనీ, గాయకులు వివిధ సందర్భాల్లో ఎన్నోసార్లు మాస్టర్ తో కలిసి వివిధ ప్రదర్శనలలో పాల్గొన్నారు. ఎంతోమంది ఆర్కెస్ట్రా కళాకారులను తీర్చిదిద్దిన గంగాధర మాస్టర్ జయంతిని ఘనంగా నిర్వహించేందుకు ఆయన శిష్యులు, కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. శనివారం జరగబోయే కార్యక్రమానికి గంగాధరం మాస్టర్ శిష్యులు కాకినాడ సినీ ఆర్కెస్టా ఆర్టిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఈ స్వరార్చన కార్యక్రమంలో పాల్గొని ఓలలాడించడానికి సిద్ధమవుతున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పెద్దిరెడ్డి గంగాధర మాస్టర్ కుమారుడు పెద్దిరెడ్డి సతీష్ కోరారు.




## కేరళ మాజీ సి.ఎం ఇంటిపై ఈడి దాడులకు నిరసనగా రెండో రోజు సిపిఎం ధర్నా

**కాకినాడ (మనసులో మాట) మే 29**

కేరళ మాజీ ముఖ్యమంత్రి, సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యుడు పినరయి విజయన్ ఇంటిపై కేంద్ర ప్రభుత్వం ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడి) దాడులకు నిరసనగా సిపిఎం కాకినాడ రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఇంద్రపాలెం మార్కెట్ సెంటర్ భగత్ సింగ్ విగ్రహం వద్దరెండో రోజు అయిన శుక్రవారం కూడా సి పి ఎం ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా సి పి ఎం కాకినాడ రూరల్ మండల కన్వీనర్ తిరుమల శెట్టి నాగేశ్వరరావు గ్రామ కార్యదర్శి చిట్టూరి విజయ్ కుమార్ మాట్లాడుతూ కేరళ రాష్ట్రం లో 10 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా రాష్ట్ర అభివృద్ధి బాటలో నడిపిన పినరయి విజయన్ ఇంటిపై ఈడి దాడులు చేయడం దారుణం అన్నారు. దేశంలోనే అక్షరాస్యత శాతం లో కేరళ మొదటి స్థానంలో ఉండడానికి కారణమైన కమ్యూనిస్టుల మీద బిజెపి పార్టీ సిబిఐ, ఈడి వంటి సంస్థలను వాడుకుని దాడులు చేయించడం దారుణం అన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదం వ్యతిరేకంగా పోరాడిన కమ్యూనిస్టు పార్టీలను బిజెపి జేబు సంస్థలు అయిన సిబిఐ ఈడి దాడులు చేస్తే భయపడము అన్నారు. దేశంలో 2014 కి ముందు అనేక రాష్ట్రాల్లో కుంభకోణాల్లో దొరికి పార్టీ బహిష్కరించిన వాళ్ళందరూ నేడు బిజెపి పార్టీలో ఉన్నారని అన్నారు. స్వయంగా నరేంద్ర మోడీ ఇతర రాజకీయ పార్టీలో ఉన్న నాయకుల అవినీతి పరులని చెప్పి వాళ్లని అనేక విధాలుగా భయభ్రాంతులకు గురి చేసి బిజెపి పార్టీలో చేర్చుకున్న తర్వాత మంత్రులు ముఖ్యమంత్రులు అవుతున్నారన్నారు. బిజెపి అధికారంలో రాకముందు అవినీతి నల్లధనం నిరుద్యోగం పెరిగిందని ధరలు పెరిగాయని ప్రభుత్వ సంస్థల దుర్వినియోగం జరిగిందని ఆందోళన చేసి నేడు అధికారం లోకి వచ్చి 12 సంవత్సరాలు గడిచిన నల్లధనం అక్రమంగా స్విజర్లాండ్ బ్యాంకు లో రహస్య ఖాతా దారుల సొమ్ము ని ఇండియా కి తీసుకొస్తానని నరేంద్ర మోడి తొలిసారి ఎన్నకల్లో ప్రజలకు ఇచ్చిన హామీ నిలపెట్టుకోలేదని ఏద్దేవా చేసారు. నిరుద్యోగం సమస్య పరిష్కారిస్తానని ఇచ్చిన ఎన్నికల హామీ ఏమేరకు చేసారో శ్వేత పత్రం కేంద్ర ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేసారు. గత ప్రభుత్వం కంటే బిజెపి ప్రభుత్వం సిబిఐ ఈడి వంటి సంస్థలను ఉపయోగించు కోవడంలో మొదటి స్థానంలో ఉందని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోలు మీద వేస్తున్న పన్నులు తగ్గించుకొని ప్రజలందరిపై భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సిపిఎం కాకినాడ రూరల్ మండల కమిటీ సభ్యులు చింతపల్లి అజయ్ కుమార్ తొట్టిపూడి రాజా ఏవి కృష్ణాజి వాసంశెట్టి చంద్రరావు అమ్మాజీ మహాలక్ష్మి గుండుబోగుల శ్రీను శ్రీనివాస్ చిట్టూరి రోహిత్ దడాల ఆదర్శ కార్తిక్ శివ తదితరులు పాల్గొన్నారు.

# ఋతుక్రమ ఆరోగ్య పరిరక్షణ అవగాహన సదస్సు

- **అపోహలు వీడి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలి - పాడా పీడీ శివరామ్ ప్రసాద్**

**పిఠాపురం (మనసులో మాట)మే 29:**

పిఠాపురం ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (పాడా) ఆధ్వర్యంలో బ్రౌజ్ స్వచ్ఛంద సంస్థ, ఎవిడెన్స్ యాక్షన్, గ్రీన్ కో సంస్థల సహకారంతో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి ఋతుక్రమ ఆరోగ్య పరిరక్షణ అవగాహన కార్యక్రమం శుక్రవారం మండల కేంద్రమైన కొత్తపల్లిలోని సురక్ష ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. అంతర్జాతీయ ఋతుక్రమ పరిశుభ్రత దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ సదస్సుకు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి కిషోరి బాలికలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, వెలుగు సీసీలు, మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థినులు, ఏఎన్ఎంలు, మహిళా పోలీసులు ఎంఎల్‌హెచ్‌పీలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పాడా పీడీ డాక్టర్ ఎన్.వి. శివరామ్ ప్రసాద్, ఏపీడీ వసంత మాధవి, గైనకాలజిస్టులు డాక్టర్ వరలక్ష్మి, డాక్టర్ ఆశా రమ్య, డాక్టర్ జ్యోతుల శ్రీనివాస్, సీడీపీఓ శ్రీకళ, రిటైర్డ్ చీఫ్ ఇంజినీర్ రామ్మోహన్, నాగమణిలు జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు.

ఈ సందర్భంగా వైద్య నిపుణులు మాట్లాడుతూ కౌమార బాలికలు ఋతుక్రమ పరిశుభ్రత, వ్యక్తిగత సంరక్షణ, పోషకాహారం తీసుకోవడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఈ విషయంలో సమాజంలో ఉన్న అపోహలను వీడి ఆరోగ్యకరమైన




జీవనశైలిని అలవర్చుకోవాలని వివరించారు. ఈ సదస్సులో ఎఫ్‌కే పాలెం, విరవాడ, గోరస, ఇసుకపల్లి, చెందుర్తి, కేహెచ్‌పేట, చిన్న జగ్గంపేట గ్రామాల నుండి ప్రత్యేక శిక్షణ పొందిన మహిళా బృందాలు, బాలికలు పాల్గొని ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన అన్ని శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కు పాడా పీడీ శివరామ్ ప్రసాద్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




# థాంక్యూ లోకేష్ అన్న

**కాకినాడ (మనసులో మాట) మే 29**

మహిళలకు 33 శాతం రాజకీయ రిజర్వేషన్లు ప్రకటించడం పట్ల తెలుగు మహిళలు శుక్రవారం హర్షం వ్యక్తం చేశారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో టీడీపీలో మహిళలకు 33 శాతం సీట్లు కేటాయిస్తామని ప్రకటించిన జాతీయ అధ్యక్షుడు మంత్రి నారా లోకేష్ కి కృతజ్ఞతలు తెలుపుతూ జిల్లా లోని మహిళా నేతల ఆధ్వర్యం లో థాంక్యూ లోకేష్ అన్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో మహిళలకు ఎప్పుడూ సముచిత స్థానం కల్పించబడినదని రాజకీయాల్లో కూడా 33 శాతం అమలు చేయాలని మహానాడు తీర్మానించిందని హర్షం వ్యక్తం చేశారు. ముందు గా ఎన్టీఆర్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి అధికార ప్రతినిధి సుంకర పావని కలగా శివరాణి అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



# గుర్రప్పాలెంలో పడకేసిన పారిశుధ్యం

- **నీటి కొరత తీవ్రతరం**

**జగ్గంపేట (మనసులో మాట) మే 29**

జగ్గంపేట మండలం గుర్రప్పాలెం గ్రామంలో పారిశుధ్య సమస్యలు,నీటి కొరత తీవ్రంగా వేధిస్తున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వెలమపేట ప్రాంత ప్రజలు గత రెండు నెలలుగా తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు.ఈ సందర్భంగా కాకినాడ జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ అడ్వైజర్, జగ్గంపేట నియోజకవర్గ ఇంచార్జ్ జుత్తుక నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడ చూసినా పారిశుధ్యం లోపించిందని, పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని విమర్శించారు.రామాలయం ప్రాంతం నుంచి వెలమపేట రజకుల వీధి వరకు అనేక ఇళ్లకు కుళాయిల ద్వారా నీటి సరఫరా నిలిచిపోయిందని, ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా అధికారులు స్పందించలేదని గ్రామస్తులు వాపోయారు. పాతికేళ్ల క్రితం వేసిన పాత పైపులైన్ల ద్వారానే ఇప్పటికీ నీటి సరఫరా కొనసాగుతుండటంతో సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వ కాలంలో కొత్త పైపులైన్లు ఏర్పాటు చేస్తామని చెప్పినా పనులు పూర్తిగా జరగలేదని ఆరోపించారు.గ్రామంలో కాలువలు శుభ్రం చేయకపోవడంతో మురుగు నీరు నిల్వ ఉండి ఈగలు, దోమలు విపరీతంగా పెరిగాయని తెలిపారు. పగలంతా ఈగల మోత, రాత్రిళ్లు దోమల బెడదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతూ అనారోగ్యాలకు గురవుతున్నారని అన్నారు. సచివాలయం పరిసర ప్రాంతాల్లోనే పారిశుధ్యం దారుణంగా ఉందంటే గ్రామంలో పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని విమర్శించారు.మరోవైపు గ్రామం చుట్టూ కోళ్ల ఫారాలు అధికంగా ఉండటంతో ఈగల సమస్య మరింత పెరిగిందని గ్రామస్తులు తెలిపారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో వెంటనే డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేసి, అక్రమ ఆక్రమణలను తొలగించి గ్రామంలో పారిశుధ్య చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# క్రీడలతో శారీరక దృఢత్వం

**కాకినాడ (మనసులో మాట) మే 29**



క్రీడల ద్వారా పిల్లల్లో శరీర దృఢత్వం కలుగుతుందని ఎం.ఎల్. సి కర్రీ పద్మశ్రీ జనసేన పార్టీ నాయకులు సందీప్ తెలిపారు .ప్లేయాక్సెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాల బ్యాట్మెంటన్ పోటీలను మూడు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు ఎంఎల్ సి కర్రీ పద్మశ్రీ జనసేన పార్టీ నాయకుడు సందీప్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక లేడీస్ క్లబ్ ప్రాంగణంలో గల ఇందిరా సుబ్బిరామిరెడ్డి స్టేడియంలో బ్యాట్మెంటన్ ఉభయ తెలుగు రాష్ట్ర స్థాయి పోటీలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాకౌట్ పద్ధతిలో ఈ పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. రెండు రాష్ట్రాల నుంచి 500 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారని తెలిపారు. ప్లేయాక్సెస్ క్లబ్ ఆర్గనైజర్ గంటి మధు కిరణ్ మాట్లాడుతూ మూడు రోజులు పాటు ఈ పోటీలను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు . క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో క్రీడలు ఆడాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబు సునీల్ కంబాల మహేష్ వెంకట సాయి దాసు మోహన్ బాల క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## "సాగుకు సమాయత్తం" అవగాహన కార్యక్రమం

- **రైతులకు పలు సూచనలు చేసిన ఏవో నాగం సుధా మాధురి**

**కిర్లంపూడి (మనసులో మాట) మే 29**



కిర్లంపూడి మండలం భూపాలపట్నంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో "సాగుకు సమాయత్తం" కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఏవో నాగం సుధా మాధురి అధ్యక్షత వహించి రైతులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సార్వా-2026 సీజన్‌కు సంబంధించి రైతులు మధ్యకాలిక వరి రకాలనే సాగు చేయాలని సూచించారు.దీర్ఘకాలిక రకాలైన ఎంటీయూ 1318 వంటి విత్తనాలను సాగు చేయవద్దని రైతులకు అవగాహన కల్పించారు.అలాగే ఈ సీజన్ నుంచి రైతులకు అవసరమైన ఎరువులను యాప్ ఆధారిత ద్వారా క్యూ ఆర్ కోడ్ విధానంలో అందజేయనున్నట్లు తెలిపారు.రైతులకు సీజన్ ప్రారంభానికి ముందుగానే రైతు సేవా కేంద్రాల్లో ఎరువుల నిల్వలు ఉంచేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఎపీఎఫ్‌ఆర్ ఫార్మర్ ఐడి ప్రాధాన్యతపై కూడా రైతులకు వివరించారు.ప్రస్తుతం ఉష్ణోగ్రతలు తగ్గి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పంటల రక్షణ కోసం పీఎండీఎస్ కిట్లు తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ ఆకుల సురేష్,వీఏఏ మాధురి తదితరులు పాల్గొన్నారు.

## పిఠాపురంలో జిల్లాస్థాయి రగ్బీ క్రీడాకారుల ఎంపికలు

- **ఎంపికైన వారు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హులు**
- **అసోసియేషన్ కార్యదర్శి లక్ష్మణరావు**

**పిఠాపురం,(మనసులో మాట) మే 29:**



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రగ్బీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 31వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటలకు పిఠాపురం ఆర్.ఆర్.బి.హెచ్.ఆర్. హైస్కూల్ గ్రౌండ్‌లో జిల్లాస్థాయి జూనియర్స్ బాలబాలికల రగ్బీ జట్ల ఎంపికలు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ నిర్వహణ కార్యదర్శి పి. లక్ష్మణరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ఎంపికల పోటీలలో పాల్గొనే క్రీడాకారులు తప్పనిసరిగా 2008, 2009, 2010 సంవత్సరాల మధ్య కాలంలో జన్మించిన వారై ఉండాలని స్పష్టం చేశారు. ఈ జిల్లాస్థాయి సెలక్షన్స్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఎంపికైన క్రీడాకారులను ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జట్టు తరపున రాష్ట్రస్థాయి జూనియర్ రగ్బీ పోటీలకు పంపిస్తామని వివరించారు. ఎంపికలలో పాల్గొనదలచిన క్రీడాకారులు తమ పుట్టిన తేదీ ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు ప్రతులను వెంట తీసుకురావాలని కోరారు.

## స్థానికుల ఫిర్యాదుపై తక్షణమే స్పందించిన మంత్రి

**నిడదవోలు (మనసులో మాట) మే 29**

నిడదవోలు పట్టణ సమీపంలోని తిమ్మరాజుపాలెం, ప్రసిద్ధ శ్రీ కోట సత్తెమ్మ ఆలయ పరిసరాల్లో ఉన్న డంపింగ్ యార్డ్ సమస్యపై రాష్ట్ర సినిమాటోగ్రఫీ, పర్యాటక శాఖ మంత్రి వర్యులు కందుల దుర్గేష్ తక్షణమే స్పందించారు. డంపింగ్ యార్డ్ నుండి వస్తున్న దట్టమైన పొగ వల్ల స్థానిక ప్రజారోగ్యానికి తీవ్ర విఘాతం కలుగుతోందని, రహదారిపై పొగ అలుముకోవడం వల్ల వాహన ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ప్రజా సమస్యలపై ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండే మంత్రి, దుర్గేష్ ఈ ఫిర్యాదుపై వెంటనే స్పందించి డంపింగ్ యార్డ్ పరిసరాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. సమస్య తీవ్రతను గమనించిన మంత్రి కందుల దుర్గేష్.. నిడదవోలు మున్సిపల్ కమిషనర్ మరియు సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా సుదీర్ఘంగా చర్చించారు.

KANCHARLA మనసులో మాట



### కిసోరి బాలికలకు జీవిత మార్గదర్శకత్వంపై

# అవగాహన సదస్సు..

**పిఠాపురం , (మనసులో మాట) మే 29:**

మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు పిఠాపురం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో కిసోరి వికాసం వేసవి కార్యక్రమాలలో భాగంగా ఎఫ్.కె.పాలెం అంగన్వాడీ కేంద్రంలో కిసోరి బాలికలకు కెరీర్ మార్గదర్శకత్వంపై శుక్రవారం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి.దుర్గారాణి మాట్లాడుతూ, కౌమార దశలో ఉన్న బాలికలు తమ ప్రతిభ, లక్ష్యాలకు అనుగుణంగా సరైన కెరీర్‌ను ఎంపిక చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న విద్యా అవకాశాలు, సాంకేతిక విద్య, నైపుణ్యాభివృద్ధి కోర్సులు మరియు స్వయం ఉపాధి మార్గాల గురించి ఆమె వివరించారు. చదువుతో పాటు కమ్యూనికేషన్ నైపుణ్యాలు, కంప్యూటర్ పరిజ్ఞానం, వ్యక్తిత్వ వికాసం కెరీర్ ఎదుగుదలకు ఎంతో అవసరమన్నారు. ఈ సందర్భంగా బాలల హక్కులు, రక్షణ చట్టాలపై అవగాహన కల్పిస్తూ, అత్యవసర పరిస్థితుల్లో పిల్లలు తక్షణ సహాయం కోసం చైల్డ్ హెల్ప్‌లైన్ నంబర్ 1098 కి కాల్ చేయవచ్చని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక అంగన్వాడీ సిబ్బంది, కిసోరి బాలికలు పాల్గొన్నారు.

## కోటనందూరు కేజీబీవీ లో అడ్మిషన్లు ప్రారంభం

- **దివ్యాంగులు, అనాధలు, బడి బయట పిల్లలు, దారిద్ర్యరేఖకు దిగువ ఉన్న 9, 10 తరగతుల బాలికలకు మొదటి ప్రాధాన్యత**

**కోటనందూరు (మనసులో మాట) మే 29**

కోటనందూరులో నూతనముగా నిర్మించిన కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయం (టైప్4) లో వసతి గృహంలో అడ్మిషన్లు ప్రారంభమైనట్లు జిసిడిఓ పి ఉమామహేశ్వరి మీడియా కు తెలియజేశారు. ఈరోజు కేజీబీవీ ని సందర్శించి బడి పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఇంటికి వెళ్లి అడ్మిషన్లుతీసుకున్నారు.జి సి డి ఓ తో పాటు ఎంఈఓ లు ఏవిఎస్ శ్రీనివాస్, రామ్ శేఖర్ లు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు జీకేఎస్ఎస్ అప్పారావు ఉన్నారు. కేజీబీవీ వసతి గృహాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయిలో ఆధునిక వసతులతో నిర్మాణం జరిగిందని, పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు అనుబంధంగా ఉంటుందని, సీసీ కెమెరాలు పర్యవేక్షణలో ఉంటుందని తెలియజేశారు. అడ్మిషన్లు ప్రారంభమైనట్లు తెలియజేస్తూ ఈ వసతి గృహంలో 100 మంది విద్యార్థులకు అవకాశం ఉంటుందని, ఇప్పటివరకు 30 మంది విద్యార్థులు అడ్మిషన్ పొందారని 9 10 తరగతి బాలికలకు మాత్రమే అవకాశం ఉంటుందని అన్నారు. దివ్యాంగులకు, అనాధలకు, బడిబయట పిల్లలకు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారికి మొదటి ప్రాధాన్యత ఉంటుందని తెలియజేశారు. వసతి గృహంలో ఉన్న విద్యార్థులకు టీచర్, వార్డెన్, వంట సిబ్బంది, వాచ్మెన్ కూడా స్త్రీలు మాత్రమే ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.




# జనాభా లెక్కల నివేదికలు వేగవంతం చేయాలి

**అమలాపురం( మనసులోమాట) మే 29:**

గత దశాబ్ద కాలంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో జరిగిన జనాభా మార్పులు, పట్టణీకరణ, నూతన గృహాల నిర్మాణం వంటి కీలక అంశాలను క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా ఖచ్చి తంగా నమోదు చేస్తూ పారదర్శకతతో జనాభా లెక్కల నివేదికలు రూపొందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ వైఖో మ్ నిధియాదేవి సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం స్థాని కలెక్టరేట్ నందు తాహసిల్దార్లు సూపర్వైజర్లు ఏన్యూమరేటర్ల తో సమావేశం నిర్వహించి 2011 నాటి లెక్క లకు నేటి 2027 జనాభా లెక్కలకు మధ్య గల వ్యత్యా సాలపై మండలాల వారీగా సమీక్షించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ 2011 సమాచారంతో పోల్చు కుంటూ ఎక్కడైనా అసాధారణ వ్యత్యాసాలు తరుగుదల లేదా విపరీత మైన పెరుగుదల కనిపిస్తే, వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పునఃపరిశీలన చేయాలని స్పష్టం చేశారు.జనగణన ప్రక్రియను పక్కా గా పూర్తి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగాచేపట్టిన 2027 జనగణన మరియు



గృహా ల లెక్కింపు ప్రక్రియను జిల్లాలో అత్యంత పారదర్శకంగా, తప్పుల్లేకుండా పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ వైఖోమ్ నిధియాదేవి అధికారులను ఆదేశించారు. 2011 నాటి జన గణన గణాంకాలకు, ప్రస్తుత 2027 తాజా సర్వే వివరాలకు మధ్య గల వ్యత్యాసాలపై మండలాల వారీగా తహసిల్దారులు, ఎంపీడీవోలు, సూపర్వైజర్లు ఎన్యూమ రేటర్లతో జేసీ సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించి నివేదికల రూప కల్పన పై సూచనలు ఆదేశాలు జారీ చేశారు.గత దశాబ్ద కాలంలో జిల్లాలో జరిగిన జనాభా మార్పులు, పట్టణీకరణ, నూతన గృహాల నిర్మాణం వంటి కీలక అంశా లను క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా ఖచ్చితంగా నమోదు చేయాలన్నారు. 2011 సమా చారంతో పోల్చు కుంటూ ఎక్కడైనా అసాధారణ వ్యత్యాసాలు తరుగుదల లేదా విపరీత మైన పెరుగుదల కనిపిస్తే, వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పునఃపరిశీలన చేయాలని స్పష్టం చేశారు. ఎన్యూ మరేటర్లు ప్రతి ఇంటిని సందర్శించి గృహాల వివరా లను, కుటుంబ సభ్యుల సమాచారాన్ని ఆన్‌లైన్ యాప్‌లో పక్కాగా నమోదు చేయాలన్నారు. 2011 నాటి డేటాకు, ప్రస్తు త డేటాకు మధ్య వ్యత్యా సాలపై మండలాల వారీగా తహ సిల్దారులు, ఎంపీడీ వోలు నిరంతరం నిఘా ఉంచి, సూపర్వైజర్ల ద్వారా డేటాను క్రాస్ వెరిఫై చేయిం చుకో వాలన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఎంపీడీవోలు, పట్టణ,మండల స్థాయిల్లో తహసిల్దారులు సమన్వ యం చేసుకుంటూ ఈ జాతీయ ప్రాముఖ్యత కలిగిన విధిని ఎటువంటి లోపాలు లేకుండా నిర్వర్తిం చాలన్నారు. ఈ సమీక్షా పస మావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వి సుబ్బారావు సిపిఓ ఎం మురళీకృష్ణ మరియు జిల్లా స్థాయి గణాంక అధికారులు, అన్ని మండలాల తహసిల్దారు లు, ఎంపీడీవోలు, మాస్టర్ ట్రైనర్లు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



## వికసిత్ భారత్' మోదీ లక్ష్య సాధన


- **ఎమ్మెల్యే నల్లమిల్లి, పార్టీ జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర**

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 29:**

'వికసిత్ భారత్' లక్ష్య సాధన కోసం దేశ పౌరులందర్నీ భాగస్వామ్యం చేస్తున్న ప్రధాని మోదీ వెనుక దేశ ప్రజలంతా సంఘటితంగా నడవాల్సిన అవసరం ఉందని, అది మన బాధ్యత కూడా అని 'సర్' బీజేపీ రాష్ట్ర కన్వీనర్, ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి అన్నారు. తూర్పు గోదావరి జిల్లా ప్రధాన కేంద్రం రాజమహేంద్రవరం కార్యాలయంలో 'నరేంద్ర మోదీ 12 సంవత్సరాల పాలన విజయాలు, దేశ అభివృద్ధి, పేదల సంక్షేమం'.. అంశాలపై శుక్రవారం జిల్లా కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథి నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి మాట్లాడుతూ పార్టీ జాతీయ, రాష్ట్ర శాఖల ఆదేశానుసారం జూన్ నెలలో పార్టీ చేయాల్సిన కార్యక్రమాలు పన్నెండేళ్ళ నమ్మకం, అభివృద్ధి, పేదల సంక్షేమం షెడ్యూలును విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. బాధ్యతలు తగ్గట్లుగా నాయకులు పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని అన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోదీ 12 సంవత్సరాల పాలనలో దేశ ప్రయోజనాల విషయంలో అనేక విజయాలు సాధించామన్నారు. వికసిత భారత్ లక్ష్య సాధన కోసం దేశ పౌరులందరినీ భాగస్వామ్యం చేస్తున్న మోదీ నాయకత్వంలో దేశాభివృద్ధి, ప్రజా సంక్షేమం విషయంలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారన్నారు. మోదీ విజయాలు, పర్యావరణ పరిరక్షణ, యోగా ప్రయోజనాలను ప్రజలకు మరింత చేరువ చేయడం కోసం కార్యాచరణ చేసి పార్టీ క్యాడర్ కు వివరించారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసుకుంటూనే రానున్న స్థానిక ఎన్నికల్లో ఎక్కువ మంది బీజేపీ కార్యకర్తలను ప్రజా ప్రతినిధులుగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా కృషి చేయాలని పార్టీ మండల అధ్యక్షులను, పార్టీ క్యాడర్ ను పిక్కి నాగేంద్ర కోరారు. పార్టీ మండల అధ్యక్షులు, పార్టీ జిల్లా పదాధికారులు, వివిధ మోర్చాల జిల్లా అధ్యక్షులు, సెల్ డిపార్ట్మెంట్స్ జిల్లా బాధ్యతలు కలిగిన వారు, మండల స్థాయి ముఖ్య నాయకులు పాల్గొన్న ఈ కార్యశాలలో దేశంలో మోదీ పాలన విజయాలు, దేశ అభివృద్ధి ప్రజా సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ, యోగా దినోత్సవం వంటి కార్యక్రమాలను నిర్వహించడానికి కార్యాచరణ రూపొందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు అడబాల రామకృష్ణ, శివ రామకృష్ణ రాజు, శెట్టిపల్లి శివనాగరాజు, మద్దిపాటి రజిని, బేతిరెడ్డి ఆదిత్య, కురగంటి సతీష్, కందికొండ రమేష్, కొయ్యే వెంకట లక్ష్మీ, ఫణీంద్ర గుప్తా, పాతూరి రవిశంకర్, నర్సిపల్లి హారిక, స్వామి సూర్య కిరణ్, చిక్కాల మోహిని, తగరం సురేష్, పెరుమాళ్ళ పవన్, మరుకుర్తి నరేశ్ కుమార్ యాదవ్, పేపకాయల కాశీ, పైబోయిన సురేంద్ర, బూరుగుపల్లి శివరామక్రిష్ణ, కందుకూరి మనోజ్ కుమార్.. తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణలో ఉన్న పోలీసులకు సైబర్ క్రైమ్ ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన

**కాకినాడ (మనసులో మాట) మే 29**



కాకినాడ జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం కాకినాడ ఏపీఎస్పీ 3వ బెటాలియన్ నందు శిక్షణ పొందుతున్న 300 మంది శిక్షణా పోలీస్ కానిస్టేబుళ్లకు హెల్మెట్ ఆవశ్యకత సైబర్ నేరాలు అనే అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీడియోల ద్వారా ఒక సమగ్ర అవగాహన కార్యక్రమాన్ని కాకినాడ ట్రాఫిక్ 1 ఇన్స్పెక్టర్ ఎన్. రమేష్ నిర్వహించారు. ఈ సదస్సులో మోటార్ సైకిల్ నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కార్లలో ప్రయాణించే వారంతా సీట్ బెల్ట్ ధరించాలని ట్రిపుల్ రైడింగ్ బైక్ స్టంట్స్ మైనర్ డ్రైవింగ్ వల్ల జరిగే ప్రమాదాల తీవ్రతను గురించి వివరించారు. అలాగే జీబ్రా లైన్స్ లేని ప్రదేశాలలో రోడ్డు దాటే విధానం ట్రాఫిక్ సైన్స్ ప్రాముఖ్యత ఆటోలలో పరిమితికి మించి ప్రయాణించరాదనే నియమాలతో పాటు రోడ్డు ప్రమాద బాధితులకు ప్రమాదం జరిగిన తేదీ నుండి 7 రోజుల వరకు వర్తించే రూ. 1,50,000 ఉచిత నగదు రహిత చికిత్స సౌకర్యం గురించి అవగాహన ఆయన కల్పించారు. మహిళల భద్రత ఈవ్ టీజింగ్ నివారణా చర్యలపై ప్రభుత్వం ప్రారంభించిన ఆపరేషన్ దండాయన గురించి వారు వివరించారు. ప్రస్తుత సమాజంలో పెరిగి పోతున్న సైబర్ నేరాలైన ఆన్‌లైన్ మోసాలు ఫేక్ లోన్ యాప్స్ ఆన్‌లైన్ జాబ్స్ వర్క్స్ మోసాలు డిజిటల్ అరెస్టుల పట్ల అప్రమత్తంగా ఉండాలని రమేష్ సూచించారు.ఈ సందర్భంగా బాధితులు ప్రజలు తక్షణ సాయం కోసం సమాచారం అందించడం కోసం సంప్రదించాల్సిన అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్ల ఉద్దేశాలను వివరించారు.

### ఎట్టకేలకు 'రాజమండ్రి ప్రెస్ క్లబ్' ఎన్నికల నిర్వహణకు
# కలెక్టర్ సానుకూల ఉత్తర్వులు

- కొత్త సభ్యత్వాల స్వీకరణ, ఓటర్ల జాబితా ప్రచురణకు స్పష్టమైన ఆదేశాలు..
- వర్కింగ్ జర్నలిస్ట్ జేఏసీ హర్షం, కలెక్టర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు..

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 29:**

గత ఏడు సంవత్సరాలుగా ఎటువంటి ఎన్నికలు లేక, వివాదాలు, కమిటీల నిలుపుదల నోటీసులతో స్తంభించిపోయిన 'రాజమండ్రి ప్రెస్ క్లబ్'కు ఎట్టకేలకు విముక్తి లభించింది. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల నిర్వహణకు, కొత్త సభ్యత్వాల స్వీకరణకు జిల్లా కలెక్టర్ చేకూరి కీర్తి సానుకూల ఉత్తర్వులు జారీ చేయటంపై స్థానిక వర్కింగ్ జర్నలిస్టులలో హర్షం వ్యక్తమవుతోంది. కలెక్టర్ తీసుకున్న ఈ నిర్ణయం ప్రెస్ క్లబ్‌కు సరికొత్త 'కీర్తి'ని తెచ్చిపెట్టిందని వర్కింగ్ జర్నలిస్ట్ జేఏసీ కొనియాడింది.

**జేఏసీ పోరాటం - కలెక్టర్ సానుకూల స్పందన**

రాజమండ్రి ప్రెస్ క్లబ్ కు గత 7 ఏళ్లుగా ఎన్నికలు జరగకపోవడం, సభ్యత్వాల పునరుద్ధరణ నిలిచిపోవడం, ఆర్థిక లావాదేవీలలో పారదర్శకత లోపించడంపై వర్కింగ్ జర్నలిస్ట్ జేఏసీ తరపున చేబోలు రాజు గతంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్ గ్రీవెన్స్) ద్వారా జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. జర్నలిస్టుల న్యాయమైన అభ్యర్థనపై స్పందించిన కలెక్టర్ చేకూరి కీర్తి .. ప్రెస్ క్లబ్ పరిపాలన లోపాలు, సభ్యత్వ వివాదాలపై సమగ్ర విచారణకు ఆదేశించారు. విచారణాధికారుల బృందం సమర్పించిన తుది నివేదికను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం, గతంలో ఎన్నికలపై ఉన్న తాత్కాలిక నిలుపుదల నోటీసును ఉపసంహరిస్తూ, ఎన్నికల ప్రక్రియను ప్రారంభించాలని జిల్లా సహకార అధికారి (డీసీఓ) ఎం వెంకట రమణ ద్వారా స్పష్టమైన ఎండార్స్‌మెంట్ జారీ చేయించారు.

**కలెక్టర్ ఉత్తర్వుల్లోని ముఖ్యమైన అంశాలు..**

కొత్త సభ్యత్వాల స్వీకరణ: ప్రెస్ క్లబ్ బైలాస్ (నిబంధనావళి) ప్రకారం ఎలాంటి పక్షపాతం లేకుండా, పెండింగ్‌లో ఉన్న, కొత్తగా వచ్చిన అన్ని సభ్యత్వ దరఖాస్తులను ప్రస్తుత కమిటీ పరిశీలించాలి. నిబంధనల ప్రకారం అర్హులైన జర్నలిస్టులందరికీ కచ్చితంగా సభ్యత్వం కల్పించాలి. అర్హులైన సభ్యులందరితో కూడిన తుది, ధృవీకరించబడిన ఓటర్ల జాబితాను అధికారికంగా ప్రచురించాలి.



**పారదర్శక ఎన్నికలు..**

బైలాస్ ప్రకారం అత్యంత పారదర్శకంగా, చట్టబద్ధంగా ఎన్నికల ప్రక్రియను నిర్వహించేందుకు ప్రెస్ క్లబ్ ప్రస్తుత పాలకవర్గం తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.


**వర్కింగ్ జర్నలిస్టుల జేఏసీ కృతజ్ఞతలు..**

ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న ప్రెస్ క్లబ్ సమస్యను పరిష్కరించి, జర్నలిస్టులకు న్యాయం చేసిన జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరికి వర్కింగ్ జర్నలిస్టు జేఏసీ తరఫున ప్రతినిధి సీహెచ్ రాజు, స్థానిక జర్నలిస్టులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కలెక్టర్ ఆదేశాల ప్రకారం, సభ్యత్వం కోరే జర్నలిస్టులందరూ ప్రెస్ క్లబ్ ప్రకటించే షెడ్యూల్

### షార్ట్‌సర్క్యూట్‌తో వస్త్ర దుకాణంలో
# భారీ అగ్ని ప్రమాదం

- రూ.70 లక్షలకు పైగా నష్టం..

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 29:**



స్థానిక కోట గుమ్మం సెంటర్ సమీపంలోని ఓ వస్త్ర దుకాణంలో శుక్రవారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి దుకాణంలోని రెండు అంతస్తులకు వ్యాపించాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది రెండు ఫైర్ ఇంజన్లతో ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అప్పటికే దుకాణంలో నిల్వ ఉంచిన పెద్ద మొత్తంలో వస్త్రాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ఘటనలో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. అయితే సుమారు రూ.70 లక్షలకు పైగా ఆస్తి నష్టం వాటిల్లినట్టు దుకాణ యజమాని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. సమాచారం తెలియగానే మాజీ ఎంపీ భరత్ సంఘటనా ప్రాంతానికి చేరుకుని పరిశీలించారు. భాధితుడిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వల్లే జరిగిందని ఆరోపించారు. విద్యుత్తు శాఖ అధికారులకు గతంలో ఎన్నోసార్లు వినియోగ సామర్థ్యానికి తగ్గట్టుగా ట్రాన్సాపార్మర్లు తదితర చర్యలు చేపట్టమని సూచించినా పట్టించుకోలేదన్నారు. ఈ రోజు విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ కారణంగా వస్త్ర దుకాణం కాలిపోయి కోటి రూపాయలకు పైగా నష్టం వాటిల్లిందని, బాధితునికి నష్ట పరిహారం ప్రభుత్వమే చెల్లించాలని భరత్ డిమాండు చేశారు.

# అంగర పీహెచ్‌సీ వద్ద ఋతుక్రమము, పరిశుభ్రతల పై అవగాహన సదస్సు

**మండపేట (మనసులో మాట) మే 29**

ఋతుక్రమము ఆరోగ్యము పరిశుభ్రత దినోత్సవాన్ని శుక్రవారం కపిలేశ్వరపురం మండలం అంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద పి.హెచ్.సి. వద్ద వైద్యాధికారులు డాక్టర్ జె. అనూజ ప్రియాంక డాక్టర్ వి. శ్రీ పూర్ణకళ ఆధ్వర్యంలో ఋతుక్రమము, ఆరోగ్యం, పరిశుభ్రత తదితరుల అంశాలపై తీసుకోవలసిన జాగ్రత్తల గురించి కిషోర్ బాలికలకు అవగాహన కలిగించారు. 14 సంవత్సరాలు పూర్తయిన వారికి హెచ్.పి.వి. వ్యాక్సిన్ చేసిన బాలికలకు సర్టిఫికెట్ ఈ సందర్భంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ విజిటర్ టి.మేరీమణి, స్టాఫ్ నర్స్ జె.బంగారు పాప, హెల్త్ సూపర్వైజర్ ఎం.నాని బాబు, ఫార్మసిస్ట్ ప్రిస్కిల్లా ఆరోగ్య సిబ్బంది



# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి కందుల

**నిడదవోలు (మనసులో మాట) మే 29**

పేదల ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ అనేది ఓ వరం అని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. నిడదవోలు లోని మంత్రి కందుల కార్యాలయంలో 38 మంది లబ్ధిదారులు లకు 14.75 లక్షల విలువైన చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు నిడదవోలు నియోజకవర్గం లో 873 మంది సభ్యులుకు 6 కోట్లకు పైగా లబ్ది చేకూర్చినట్లు తెలిపారు. నిడదవోలు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఓటర్ల హక్కుల పరిరక్షణే లక్ష్యంగా 'సర్' కార్యక్రమం

- రావులపాలెంలో అవగాహన సభ
- ప్రతి అర్హుడి ఓటు జాబితాలో ఉండేలా కృషి చేయాలి
- పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన వైసిపి జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి

**కొత్తపేట (మనసులో మాట) మే 29**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైసీపీ అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో రావులపాలెం ఫంక్షన్ హాల్ నందు శుక్రవారం నిర్వహించిన సర్ కార్యక్రమం నిర్వహించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో పార్టీ నాయకులు అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుండి తొలగిపోకుండా పార్టీ శ్రేణులు గ్రామ స్థాయిలో ఇంటింటికి వెళ్లి పరిశీలన చేయాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వ హయాంలో ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలోనూ, ప్రజాస్వామ్య పరిరక్షణలోనూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని చిర్ల జగ్గిరెడ్డి పేర్కొన్నారు. పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేస్తూ ప్రతి బూత్‌లో పార్టీని మరింత బలోపేతం చేయాలని, రానున్న ఎన్నికలకు ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలని సూచించారు. కార్యక్రమం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో సాగగా, నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేశారు.



# ఈడి దాడులకు సీపీఎం నిరసన

**నిడదవోలు (మనసులో మాట) మే 29**

తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గం సమిస్రేగూడెంలో కేరళ రాష్ట్ర మాజీ సీఎం, సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు పినరై విజయన్ పై కేంద్ర ప్రభుత్వం ప్రేరేపిత ఈడి దాడులను ఖండిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి జువ్వల రాంబాబు మాట్లాడుతూ కేరళలో సీపీఎం ప్రతిష్ట ను తెబ్బతీసే ప్రయత్నంలో భాగంగా చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కుట్ర పన్నుతున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కనకదుర్గా దేవి దివ్య మంగళ దర్శనం



**గోకవరం (మనసులో మాట), మే 29 :**

ఏజెన్సీ మొఖద్వారం, మండల కేంద్రమైన గోకవరంలోని స్థానిక దేవి చౌక్ ఆలయంలో కొలువై ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారు దివ్య మంగళ దర్శనం కోసం శుక్రవారం అత్యధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారిగా, రైతుల పాలిట కల్పవల్లిగా పూజలందుకుంటున్న శ్రీ కనకదుర్గ అమ్మవారి దివ్య మంగళ దర్శనం కోసం భక్తులు అత్యధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారని ఆలయ అర్చకులు వల్లూర శ్రీను శర్మ తెలిపారు

## సెక్యూరిటీ గార్డ్ సమస్యలపై డిసిఎల్ ఆఫీస్ లో జాయింట్ సమావేశం



**కాకినాడ (మనసులో మాట) మే 29**

జి జి హెచ్ సెక్యూరిటీ గార్డ్ ని విధులలోకి తీసుకోవాలని కోరుతూ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ ఎన్ బుల్లి రాణి సమక్షంలో జాయింట్ మీటింగ్ నిర్వహించారు .ఈ జాయింట్ మీటింగ్ కి సిఐటియు సంఘం నుంచి నగర కన్వీనర్ మలకా వెంకటరమణ కో కన్వీనర్స్ పలివెల వీరబాబు మేడిశెట్టి వెంకటరమణ హాజరై వారు మాట్లాడుతూ జాయింట్ మీటింగ్ కి కార్తికేయ సెక్యూరిటీ సర్వీస్ నుంచి ప్రతినిధులు జిజిహెచ్ అధికారులు నుంచి ప్రతినిధులు హాజరు కాకపోవడం చాలా దారుణం అన్నారు. ఇప్పటివరకు 10 జాయింట్ మీటింగ్స్ జరిగితే యాజమాన్యం వారు కేవలం 3 సమావేశాలకే హాజరవ్వడం సరైనది పద్ధతి కాదని అన్నారు. విధులు చేసిన మిగిలిన ఇద్దరు కార్మికులను కూడా విధులలోకి తీసుకునే విధంగాను క్యాజువల్ లీవులు పే షిప్పులు ఎంవోయూ లో ఉన్న విధంగా వేతనాలు చెల్లించాలని ఆ విధంగా లేబర్ అధికారులు ఆదేశం ఇవ్వాలని కోరారు. జీతాల పెంపుదల కోసం సెలవులు సాధనకు కార్మికులంతా కలిసి రావాలని పిలుపు నిచ్చారు. డి సి ఎల్ బుల్లి రాణి మాట్లాడుతూ ఫెస్టివల్ హాలిడేస్ పే షిప్ట్ ఎంఓ యు చేయాలని కాంట్రాక్టు సంస్థకి, జి జి హెచ్ అధికారులకు లేక పంపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో లంకె ధర్మ కాదా భాగ్యలక్ష్మి సేరు శివగంగా సేరు దుర్గ పిఎల్ దేవి పి రాజబాబు తదితరులు పాల్గొన్నారు

## పి ఆర్ ఎస్ మెమోరియల్ టోర్నమెంట్ విజేత పీ చామవరం

- **రన్నర్ ఆఫ్ రౌతులపూడి**

**రౌతులపూడి, (మనసులో మాట) మే 29:**




చనిపోయిన స్నేహితుల జ్ఞాపకార్థం గొల్లు ప్రసాద్ కోరుప్రోలు రామకృష్ణ, ఆచంట సతీష్ మెమోరియల్ రౌతులపూడి మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ షేక్ సలీం ఆధ్వర్యంలో నిర్వహించారు. సుమారు 22 జట్లు పాల్గొన్న ఈ టోర్నీ ఫైనల్ మ్యాచ్లో రౌతులపూడి కర్మ టీం పై పిచ్ అమవరం టీం విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన పి. చామవారం 65 పరుగులు చేయగా రౌతులపూడి టీం 59 పురుగులకు అలౌట్ అయింది. ఈ టోర్నమెంట్ విన్నర్ కి ఇజ్జపు వీర్రాజు 2001 పదోతరగతి బ్యాచ్ 15000 స్పాన్సర్ చేయగా వారి చేతులు మీదుగా విజేత టీంకు అందజేశారు. రన్నర్ ఆప్ నిలిచిన రౌతులపూడి టీం కి జనసేన పార్టీ శంకవరం మండల ఉపాధ్యక్షుడు తెలపంటి బుజ్జి పదివేల రూపాయలు స్పాన్సర్ చేయగా తుని జోన్ ఆత్మ కమిటీ వైస్ చైర్మన్ కరణం సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా అందజేశారు. అలాగే మూడో స్థానంలో నిలిచిన రౌతులపూడి కేకే టీంకు అల్లు సాయి 5000 రూపాయలు ప్రకటించగా యువ నాయకులు ఇట్టంశెట్టి అశోక్, అల్లు సాయి చేతుల మీదుగా షీల్డ్ మరియు చేక్ ను అందజేశారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ వీర్రాజు మాట్లాడుతూ క్రీడలు మనిషిని ఎంతో ఉన్నత స్థానానికి తీసుకువెళ్తాయని ఇంత మంచి టోర్నమెంట్ ఏర్పాటుచేసిన షేక్ సలీమ్, అండ్ టీం కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఫైనల్లో తలపడ్డ రెండు టీములు పోటా పోటీగా ఆడారని వీర్రాజు అన్నారు. యువ నాయకుడు అశోక్ మాట్లాడుతూ రౌతులపూడి లో సరైన ఆట స్థలం లేదని తెలపగా ఈ విషయంపై స్పందించిన కరణ సుబ్రహ్మణ్యం ఈ క్రీడా మైదానం కోసం ఎంపీ తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ దృష్టికి తీసుకు వెళ్తానని సుబ్రహ్మణ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో కీర్తి నాగు, కొరుప్రోలు శ్రీను స్వామి, తంతపు రెడ్డి జయగంట, కందుల శివ, అంకంరెడ్డి ప్రసాద్, కైసర్ల రవి, పైల నరసింహ, చిన్న దొర, గొల్లు సాంబశివ పాల్గొన్నారు.

## బట్టల షాపు యజమానికి అండగా కూటమి ప్రభుత్వం

- **ఇలాంటి వాటిని కూడా వైసీపీ రాజకీయం చేయడం శోచనీయం**
- **అగ్నిప్రమాదానికి గురైన షాపును పరిశీలించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర**

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 29:**



అగ్ని ప్రమాదం కారణంగా నష్టపోయిన వ్యాపారి కాళే చిన్నికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని తూర్పు గోదావరి జిల్లా బీజేపీ అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర భరోసా ఇచ్చారు. స్థానిక మెయిన్ రోడ్డులో చిన్నికి చెందిన టాప్స్ కార్నర్ బట్టల దుకాణంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం సంభవించి నష్టం సంభవించడంతో నాగేంద్ర సదరు షాపునకు వెళ్లి పరిశీలించారు. షాపు యజమాని కాళే చిన్నిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి అప్పారావు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా నాగేంద్ర మాట్లాడుతూ ఏసీ ఆన్ చేయడంతో షార్ట్ సర్క్యూట్ సంభవించి ప్రమాదం సంభవించిన విషయం తెలుసుకున్నామన్నారు. వెంటనే వచ్చి మంటలు పక్క షాపులకు వ్యాపించకుండా చాకచక్యంగా మంటలను అదుపుచేయడం పట్ల అగ్ని మాపక సిబ్బందిని అభినందించారు. ఇలాంటి ప్రమాదాన్ని కూడా వైసీపీ రాజకీయం చేయడం శోచనీయమని ఆయన వ్యాఖ్యానించారు. ఈ ప్రమాద విషయాన్ని కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బాధితుడి కాళే చిన్నికి తగిన న్యాయం చేస్తామన్నారు. ఇలాంటి ప్రమాదాలు జరిగినపుడు స్థానికులు కూడా తమవంతుగా సాయం చేసి ఆదుకోవలసిన అవసరం ఉందన్నారు.

## టీడీపీ నాయకుడు చినిమిల్లి ప్రసాద్ మాతృమూర్తి మృతి





- **చిత్రపటానికి నివాళులర్పించిన ముఖ్య నేతలు**

**తణుకు (మనసులో మాట)మే, 29:**

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చినిమిల్లి ప్రసాద్ మాతృమూర్తి చినిమిల్లి వరలక్ష్మి ఇటీవల కన్నుమూశారు. ఈ విషయం తెలుసుకున్న పార్టీ ముఖ్య నాయకులు శుక్రవారం తణుకు నియోజకవర్గ పరిధిలోని పైడిపర్రు గ్రామంలో గల వారి స్వగృహాన్ని సందర్శించారు.అక్కడ వరలక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు. అనంతరం శోకతప్త హృదయంతో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా.ముళ్ళపూడి రేణుక, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# ప్రతి బడి ఈడు చిన్నారి పాఠశాలలో చేరాలి

• ప్రాజెక్టు అధికారి.

**రంపచోడవరం (మనసులో మాట) మే 29**




ఐ.టి.డి.ఏ., చింతూరు కార్యాలయంలో శుక్రవారం ప్రాజెక్టు అధికారి శుభం నోఖ్వాల్ ఆధ్వర్యంలో "బడి పిలుస్తుంది" కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు.కార్యక్రమ ప్రారంభ సందర్భంగా భారత మాజీ రాష్ట్రపతి, మహనీయ విద్యావేత్త డా. సర్వేపల్లి రాధాకృష్ణ గారి చిత్రపటానికి పూల మాలలు అర్పించి జ్యోతి ప్రజ్వలన నిర్వహించారు. అనంతరం "బడి పిలుస్తుంది" అవగాహన గీతాన్ని ప్రారంభించి విద్య ప్రాముఖ్యతను తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ, బడి ఈడు పిల్లలందరిని తప్పనిసరిగా పాఠశాలలో చేర్పించాలని, అలాగే చదువు మధ్యలో మానివేసిన విద్యార్థులను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జూన్ 12 నాటికి 100 శాతం విద్యార్థుల నమోదు పూర్తి చేయాలని సంక్షేమ మరియు విద్యా సహాయకులు, మండల విద్యాశాఖ అధికారులు, సహాయ గిరిజన సంక్షేమ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు సూచించారు. జూన్ 1 నుండి 16 వరకు ప్రతిరోజు పాఠశాలల వారీగా విద్యార్థుల నమోదు వివరాలు, ఫోటోలు, వీడియోలను షెడ్యూల్ ప్రకారం ఐ.టి.డి.ఏ. కార్యాలయానికి పంపించాలని మండల విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.

తదనంతరం అధికారులు, ఉపాధ్యాయులు, సంక్షేమ మరియు విద్యా సహాయకులు కలిసి చింతూరు పట్టణంలో "బడి పిలుస్తుంది" అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రజలకు విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, సహాయ గిరిజన సంక్షేమ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, సంక్షేమ మరియు విద్యా సహాయకులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# కూనవరం లో విజయవంతమైన మహానాడు

**రంపచోడవరం (మనసులో మాట) మే 29**



పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం కూనవరం మండల స్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 'మినీ మహానాడు' కార్యక్రమం అద్భుత విజయవంతమైందని కూనవరం మండల అధ్యక్షుడు , క్లస్టర్ ఇంచార్జ్ మండల కమిటీ నాయకులు సంయుక్తంగా ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు.

ఈ మే 27, 28 తేదీలలో జరిగిన ఈ మండల మహానాడు విజయవంతం కోసం అహర్నిశలు శ్రమించిన క్లస్టర్ యూనిట్, యూనిట్ బూత్ కమిటీలు, గ్రామ కమిటీల నాయకులకు, పార్టీ కేడర్‌కు నిరంతరం సహకరించిన మీడియా మిత్రులకు, తరలి వచ్చిన ప్రజలకు ఇతరులకు ఈ సందర్భంగా వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

**ప్రజా సమస్యలపై సుదీర్ఘ చర్చ – తీర్మానాలు**

ఈ మండల మహానాడు వేదికగా గ్రామ, మండల స్థాయిలలోని ప్రజా సమస్యలపై విస్తృతంగా చర్చించామని నాయకులు తెలిపారు . గత ఐదేళ్ల ప్రభుత్వ హయాంలో రోడ్లు, తాగునీరు వంటి కనీస మౌలిక వసతులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, ఆయా సమస్యలన్నింటినీ క్రోడీకరించి ఈ మహాసభలో కీలక తీర్మానాలు చేసినట్లు వివరించారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా చెప్పు కునేందుకు ఈ సమావేశం ఎంతగానో ఉపయోగపడిందని, తెలుగుదేశం పార్టీ తీసుకున్న ఈ చొరవపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.

**పోలవరం ముంపు గ్రామాలపై ప్రత్యేక తీర్మానం**

ఈ ప్రాంతంలో ప్రధానంగా ఉన్న పోలవరం ముంపు సమస్యపై ఈ సభలో సుదీర్ఘంగా చర్చించారు. ఫేజ్ 45.47 లో కొన్ని గ్రామాలు ఉన్నప్పటికీ, ఫేజ్ 1 పరిధిలోని భూములన్నీ నీట మునిగిపోతున్నాయి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. 2029 కళ్ళ పూర్తి చేసి జాతికి అంకితం చేస్తానని అనౌన్స్ చేసియుడుట వలన ముంపు గ్రామాల ప్రజలు భయందోళనలు చెందుతున్నారు. ప్రస్తుతం దరిదాపు 38 గ్రామాలు ఇంకా ఇదే పరిస్థితిని ఎదుర్కొంటున్నాయని, ఆయా ముంపు గ్రామాలను యుద్ధ ప్రాతిపదికన ఎట్ ఎ టైమ్ (ఒకేసారి) పరిగణనలోకి తీసుకుని తగిన న్యాయం చేయాలని మండల మహానాడులో ఏకగ్రీవంగా తీర్మానించారు.

**ప్రభుత్వ దృష్టికి సమస్యలు**

మండల మహానాడులో ఆమోదించిన ప్రజా సమస్యల తీర్మానాలన్నింటినీ స్థానిక శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి దృష్టికి తీసుకెళ్లనున్నట్లు నాయకులు తెలిపారు. కూటమి ప్రభుత్వం ద్వారా ఈ సమస్యలన్నింటికీ త్వరితగతిన పరిష్కారం లభిస్తుందనే నమ్మకం ప్రజల్లో వ్యక్తమవుతోందని వారు తెలిపారు

# నేలటూరు లో ముగిసిన రెవెన్యూ గ్రామ సభలు






**మండపేట (మనసులో మాట ) మే 29**

ఒక నెల ఒక గ్రామం నాలుగుసార్లు సందర్శన అనే కార్యక్రమం కపిలేశ్వరపురం మండలం నేలటూరు గ్రామంలో శుక్రవారంతో ముగిసాయి. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు ప్రతీ నెల నాలుగు వారాల్యూ ఒక గ్రామం సందర్శించి, భూ సమస్యలు,పరిష్కారం కోసం రెవెన్యూ గ్రామ సభలు నిర్వహణలో భాగంగా కపిలేశ్వరపురం మండలంలో మొదటి సారిగా నేలటూరు గ్రామం లో నిర్వహించడం జరిగింది. ఈ నెల 28వ తేదీ ఆఖరు గురువారం బక్రీద్ సెలవు దినం కావడంతో ఈ రోజు శుక్రవారం నిర్వహించారు.తహసీల్దార్ జి. శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన నేలటూరు గ్రామ సభలు లో రైతులు నుండి అందిన భూ సమస్యల దరఖాస్తులు పరిష్కరించారు. దీర్ఘకాలంగా వున్న రెవెన్యూ సమస్యలు గ్రామం లోనే పరిష్కారం దొరికినందుకు రైతులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ గ్రామ సభ లో రీ సర్వే డి టి గౌరి, సచివాలయం సర్వేయర్ మహేష్,వి ఆర్ ఓ రాముడు, రైతులు పాల్గొన్నారు.

# పిఠాపురంలో వృద్ధాశ్రమం ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

**కాకినాడ (మనసులో మాట) మే 29**



ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో వయోవృద్ధుల సంక్షేమం కోసం ఆధునిక వసతులతో కూడిన వృద్ధాశ్రమం ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనలతో ప్రత్యేక చొరవ తీసుకొని మిషన్ శక్తి పథకం ద్వారా పిఠాపురంలో వృద్ధాశ్రమం ఏర్పాటు చేయాలని ఈ ఏడాది జనవరిలో కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రికి లేఖ రాయడం జరిగిందని, దీనిపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తదుపరి చర్యల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసిందన్నారు. దీంతో పాటు ఈ ఏడాది ఏప్రిల్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును వ్యక్తిగతంగా కలిసి వృద్ధాశ్రమం ఏర్పాటుకు సహకరించాలని విజ్ఞప్తి చేయగా తాజాగా రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు వృద్ధాశ్రమం నిర్వహణకు అర్హత కలిగిన ఎన్జీవో సంస్థను త్వరితగతిన గుర్తించి ఆ సంస్థ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమం నిర్వహణ చేపట్టాలని జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ పిఠాపురం నియోజకవర్గంలో వృద్ధుల సంక్షేమం భద్రతే లక్ష్యంగా అత్యాధునిక ఆశ్రయం ఏర్పాటుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. వృద్ధులకు భద్రత వైద్య సేవలు పోషకాహారం సౌకర్యవంతమైన నివాసం కల్పించే విధంగా ఈ వృద్ధాశ్రమం ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు

## సోషల్ మీడియాలో మహిళ అశ్లీల వీడియోలు.. పోలీసుల అదుపులో నిందితుడు



**రౌతులపూడి, (మనసులో మాట) మే 29:**

రౌతులపూడి గ్రామానికి చెందిన ఒక గృహిణి అశ్లీల వీడియోలను ఇంస్టాగ్రామ్ లో అప్లోడ్ చేసిన నిందితుడు రావాడ నాని బాబును రౌతులపూడి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రౌతులపూడి ఎస్సై వెంకటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం రౌతులపూడి గ్రామానికి చెందిన మహిళ అశ్లీల వీడియోలను ఇంస్టాగ్రామ్ లో అప్లోడ్ చేయడంతో అవమాన భారంతో గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిందని కర్రి వరహాలు బాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ జరిపి నిందితుడు రావాడ నాని బాబును రౌతులపూడి శివారు శివాలయం వద్ద అదుపులోకి తీసుకుని న్యాయస్థానం ముందు హాజరు పరచగా 15 రోజులు రిమాండ్ విధించారని వెంకటేశ్వరరావు తెలిపారు.

# బీటీ రోడ్డు పనులు పరిశీలించిన ఎంపీపీ గొల్లపల్లి



- ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి

**ఏలేశ్వరం (మనసులో మాట) మే 29**

ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా చొరవతో పెద్దనాపల్లి నుండి చిన్నింపేట వరకు చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులు వేగంగా కొనసాగు తున్నాయి .ఈ నిర్మాణ పనులను ఏలేశ్వరం మండల ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి స్వయంగా శుక్రవారం పరిశీలించారు. రోడ్డు పనుల నాణ్యత నిర్మాణ వేగం ప్రజలకు కలిగే ప్రయోజనాలపై ఆర్ అండ్ బీ అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా గొల్లపల్లి బుజ్జి మాట్లాడుతూ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా నాయకత్వంలో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగుతున్నాయని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో రహదారి సౌకర్యాలు మెరుగు పడటంతో ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ అధికారులు నాయకులు సుంకర సత్య నారాయణ స్థానిక ప్రజలు పాల్గొన్నారు



# ఆర్ఎంసి నూతన ప్రిన్సిపాల్ డాక్టర్ ఉషా కిరణ్ ని కలిసిన సెక్యూరిటీ గార్డ్స్

**కాకినాడ (మనసులో మాట) మే 29**

కాకినాడ రంగరాయ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ ఉషా కిరణ్ ను సిఐటియు అనుబంధ సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ సభ్యులు శుక్రవారం సాయంత్రం మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు నగర కోకన్వీనర్ పలివెల వీరబాబు మాట్లాడుతూ జిజిహెచ్ ఆర్ఎంసి లలో సెక్యూరిటీ గార్డ్స్ సమస్యల గురించి ఆయన కి తెలిసిందేనని అన్నారు .



కాంట్రాక్ట్ సంస్థ వారు ఎంవోయూ ప్రకారం సెక్యూరిటీ గార్డ్స్ కి ఇవ్వాల్సిన జీతాలు సెలవులు ఇతర సౌకర్యాలపై ప్రిన్సిపల్ తమ పరిధిలో తగిన న్యాయం జరిగే విధంగా సహకరించాలని వారు కోరుతున్నామన్నారు. దీనిపై ప్రిన్సిపల్ ఉషా కిరణ్ స్పందిస్తూ జరుగుతున్న విషయాలు తన గమనంలో ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఉషా కిరణ్ కు సిఐటియు నగర కమిటీ తరపున సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ తరఫున అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కన్వీనర్ మలక వెంకటరమణ కోకన్వీనర్స్ మేడిశెట్టి వెంకటరమణ పలివెల వీరబాబు లతోపాటు సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ నాయకులు లంకే ధర్మ కాదా భాగ్యలక్ష్మి శేరు దుర్గ పోతుల దేవి సేరు శివగంగ రాజాబాబు సత్తిబాబు నానాజీ తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరికీ ఫస్ట్ ఎయిడ్ శిక్షణ ఎంతో అవసరం

- ఐఓసీఎల్ చీఫ్ టెర్మినల్ మేనేజర్ ప్రదీప్ బుద్ధ

**గోకవరం (మనసులో మాట), మే 29 :**

ప్రతి ఒక్కరూ ఫస్ట్ ఎయిడ్ శిక్షణ పొందడం ఎంతో ఉపయోగమని ఐఓసీఎల్ చీఫ్ టెర్మినల్ మేనేజర్ వీహెచ్ ప్రదీప్ బుద్ధ అన్నారు. శుక్రవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తూర్పుగోదావరి జిల్లా ఆధ్వర్యంలో గోకవరం మండలం గుమ్మళ్ళదొడ్డి గ్రామంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐఓసీఎల్) రాజమండ్రి టెర్మినల్ (మార్కెటింగ్




డివిజన్) క్యాంపస్ లో బేసిక్ ఫస్ట్ ఎయిడ్ శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఆర్ గురించి, ఎప్పుడు ఏ సందర్భంలో ప్రమాదం జరిగిన వెనువెంటనే చేయు ప్రథమ చికిత్స గురించి, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు, పాముకాటు కు ప్రథమ చికిత్స పై అవగాహన కల్పించారు. సేఫ్టీ ఆఫీసర్ పీఏ అస్లాం పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో మేనేజర్ ఎమ్ భాస్కరరావు, రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ డాక్టర్ రమణ, కోశాధికారి డాక్టర్ డాక్టర్ మహాలక్ష్మి, సభ్యులు శ్రీనివాసరావు, చంటి, చిన్ని, పద్మ తదితరులు పాల్గొన్నారు

# పీఎం రాష్ట్రీయ బాల పురస్కార్ కు దరఖాస్తులు ఆహ్వానం

**ఏలూరు, మే, 29(మనసులో మాట)**

ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డుల కొరకు అర్హులైన అభ్యర్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఆన్లైన్ ద్వారా జులై, 31 వతేదీ లోగా .దరఖాస్తు చేసుకోవాలని జిల్లా బాలల సంరక్షణాధికారి సిహెచ్. సూర్యచక్రవేణి ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ, న్యూఢిల్లీ వారు ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డులు 2026 సంవత్సరానికై ఆన్ లైన్ లో ది.31 జూలై 2026 లోపు దరఖాస్తులు స్వీకరిస్తారని, కావున సాంస్కృతిక, సమాజ సేవ, క్రీడలు, సైన్సు & టెక్నాలజీ, ఎన్విరాన్మెంట్ వంటి వివిద రంగాలలో అత్యుత్తమ ధైర్యసాహసాలు మరియు ప్రతిభ కనబరిచిన 5 సంవత్సరాల నుండి 18 సంత్సరాల లోపు వయసు కలిగిన బాలలు వ్యక్తిగతంగా కానీ, ఏదైనా సంస్థ ద్వారా కానీ వారి యొక్క వ్యక్తిగత వివరాలు మరియు వారు సాధించిన ప్రతిభకు సంబందించిన సర్టిఫికెట్స్, పత్రికల లో ప్రచురించబడిన పేపర్ క్లిపింగ్స్ మరియు ఇతర సంబందిత డాకుమెంట్స్ తో https://award. gov.in పోర్టల్ నందు ది 31.07.2026 లోపుగా నమోదు చేసుకోవాలన్నారు. . ప్రత్యేకించి మిషన్ వాత్సల్య పథకంతో అనుబంధం ఉన్న NGOల ప్రతినిధులకు, మిషన్ వాత్సల్య పథకం కింద నిధులు పొందుతున్న CCIల ను నడుపుతున్న NGOలు వారి వారి సంస్థల ద్వారా అభివృద్ధి చెందుచున్న బాలల తరుపున కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. మరిన్ని వివరాలకు జిల్లా బాలల సంరక్షణ అధికారిని సి.హెచ్.సూర్యచక్రవేణి 9491063810 నెంబర్ కి ఫోన్ చేసి సంప్రదించవచ్చన్నారు.



# క్యాన్సర్ పై అవగాహనా గోడ పత్రిక ఆవిష్కరణ

**ఏలూరు (మనసులో మాట), మే 29:**

'ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం' సందర్భంగా శుక్రవారం ఏలూరు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో డీఎంహెచ్ఓ డాక్టర్ యూ శోభ వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ప్రజలలో పొగాకు వలన సంభవించే లంగ్ క్యాన్సర్, నోటి క్యాన్సర్ తదితర అనేక రకాల వ్యాధులు గురించి అవగాహన కల్పించడం కోసం నేడు (శనివారం) జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో అవగాహనా ర్యాలీ నిర్వహించనున్నట్టు ఆమె తెలిపారు.



మనసులో మాట
KANCHARLA

## గౌడ సంఘానికి అండగా ఉంటా...!



- **మాజీ మంత్రి కొట్టు సత్యనారాయణ**

**తాడేపల్లిగూడెం (మనసులో మాట) మే 29 :**

గౌడ సంఘానికి తాను ఎప్పుడు అండగ ఉంటానని మాజీ మంత్రి కొట్టు సత్యనారాయణ భరోసానిచ్చారు. ఇటీవల తాడేపల్లిగూడెంలో జరిగిన గౌడ సంఘ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శిగా కారింకి వీర్రాజు, రూరల్ మండల అధ్యక్షుడిగా కొన కళ్ళ బుల్లియ్య, జిల్లా కార్యదర్శిగా ఆదినారాయణను ఎన్నుకున్నారు. శుక్రవారం ఈ సందర్భంగా వారు మాజీ మంత్రి కొట్టు సత్యనారాయణను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన మాట్లాడుతూ ఐకమత్యానికి, కట్టుబాట్లకు నిదర్శనం గౌడ సంఘం అని పేర్కొన్నారు. సంఘ భవన నిర్మాణానికి తాను ఎంతో సహకారం అందించానని గుర్తు చేశారు. భవిష్యత్తులో కూడా తన సాకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. గౌడ సంఘ పెద్దలు పాల్గొన్నారు.

## తునిలో పీజీఆర్ఎస్ కు 104 అర్జీలు



**తుని (మనసులో మాట) మే 29**

కాకినాడ జిల్లా తుని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన 'వన్ మంత్ వన్ విలేజ్ ఫోర్ విజిట్స్' కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ స్వయంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ముఖ్యంగా పింఛన్లు, ఇళ్ల స్థలాలు, భూ రికార్డులు, మరియు రీసర్వే వంటి వివిధ రకాల సమస్యలపై ప్రజల నుంచి కలెక్టర్ మొత్తం 104 అర్జీలను స్వీకరించారు. ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించిన కలెక్టర్.. ఈ అర్జీలన్నింటినీ వెంటనే సంబంధిత శాఖలకు పంపించి, నిర్ణీత గడువులోగా ఎలాంటి ఆలస్యం లేకుండా పరిష్కరించాలని అధికారులను గట్టిగా ఆదేశించారు

## చెట్టుని ఢీకొని యువకుడి మృతి

**కాజులూరు (మనసులో మాట), మే 29:**



యానాం ద్వారపూడి రహదారి.. కోలంక వద్ద చెట్టును ఢీకొని తాళ్ళరేవుకు చెందిన యువకుడు చిల్లా సందీప్ (22) మృతి చెందాడు. బైక్ ను అతివేగంగా నడపటం వల్లే ఈ ప్రమాదానికి కారణంగా స్థానికులు చెబుతున్నారు. తాళ్ళరేవు నుండి రాజమండ్రి బైక్ పై ప్రయాణిస్తున్న సందీప్ అత్యంత వేగంగా హై స్కూల్ వద్ద రోడ్డు పక్కన గల చెట్టును ఢీకొనడంతో సంఘటనా స్థలంలోనే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. సందీప్ ఎలక్ట్రీషియన్ గా పని చేస్తున్నట్లు మృతుని కుటుంబ సభ్యులు తెలిపారు.

# పచ్చిరొట్ట భూసారాన్ని పెంచుతుంది: వెంకటేష్





**ఏలూరు, మే, 29(మనసులో మాట)**

పచ్చిరొట్ట ఎరువులతో భూసారం మరింత పెంచవచ్చని ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ బి. వెంకటేష్ చెప్పారు.దెందులూరులో శుక్రవారం విత్తన గుళికల కార్యక్రమం నిర్వహించారు. (పచ్చిరొట్ట ఎరువులు) అమలు చేస్తున్న రైతుల పొలాలను సందర్శించి పరిశీలించారు. అనంతరం దెందులూరు రైతు సేవా కేంద్రం లో సమీక్ష సమావేశం నిర్వహించి పచ్చిరొట్ట ఎరువుల డాక్యుమెంటేషన్, ఎస్ టు ఎస్ డాక్యుమెంటేషన్ తదితర విషయాల ఎంట్రీలపై సమీక్ష నిర్వహించి సంబంధిత రికార్డులను సక్రమంగా నమోదు చేయాలని సూచించారు.మొత్తం 10 ఎకరాల్లో ఏర్పాటు చేసిన రెండు బ్లాకులను పరిశీలించగా, రైతులు పెనుబోయిన శ్రీనివాసరావు,పి. రంగారావు,లావేటి రాజశేఖర్,మక్కా మహేష్, సున్నం సత్యనారాయణ పొలాలను సందర్శించి సాగు పరిస్థితులు, పంటల అభివృద్ధిని సమీక్షించారు.ఈ సందర్భంగా ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటేష్ మాట్లాడుతూ రసాయనిక ఎరువుల కారణంగా భూసారం తగ్గిపోతుందని, పచ్చిరొట్ట విత్తనాలు, సేంద్రియ ఎరువులతో భూసారం పెంపొందుతుందన్నారు.

# టీడీపీ క్లష్టర్ ఇన్చార్జులకు సత్కారం

**జగ్గంపేట,(మనసులో మాట) మే 29**

కేంద్ర టీడీపీ ఆదేశాల మేరకు జగ్గంపేట నియోజకవర్గంలో మహానాడును విజయవంతం చేసిన క్లస్టర్ ఇంచార్జ్‌లు, మండల పార్టీ అధ్యక్షులను ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు మెంబర్, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు ఘనంగా సన్మానించారు.



**సన్మానం అందుకున్నవారు**

క్లస్టర్ ఇంచార్జ్‌లు: కన్నబాబు, అడపా భరత్ కుమార్, జాస్తి వసంత్, పాలకుర్తి ఆదినారాయణ, బస్వా సూర్యప్రకాష్ రావు (చినబాబు), దేవరపల్లి మూర్తి, పాఠం శెట్టి మురళి కృష్ణ, కుర్ల చినబాబు

మండల అధ్యక్షులు: జీను మణిబాబు, పిల్ల చంటిబాబు, వీరం రెడ్డి కాశి బాబు, పోతుల మోహన్రావు

జ్యోతుల నెహ్రూతో పాటు కాకినాడ జిల్లా పార్లమెంటరీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్, నియోజకవర్గ టీడీపీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**జ్యోతుల నెహ్రూ వ్యాఖ్యలు:**

"పార్టీ కోసం కష్టపడిన వారికి ఎప్పటికీ గుర్తింపు ఉంటుంది. కష్టపడిన కార్యకర్తలను సన్మానించడం అంటే మనల్ని మనం సన్మానించుకోవడమే. ఇది మంచి సాంప్రదాయం" అని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓపెన్ ఎయిర్ థియేటర్ ను ప్రారంభించిన వీసీ ప్రసన్న

**కాకినాడ (మనసులో మాట) మే 29**




ఆదికవి నన్నయ యూనివర్సిటీలో కాకినాడ కు చెందిన ఎలైట్ ప్రాసెస్ టెక్నాలజీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ 25 లక్షల రూపాయలు ఆర్థిక సహకారం తో నూతనంగా నిర్మించిన ఓపెన్ ఎయిర్ థియేటర్ ను వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ శుక్రవారం ప్రారంభించారు. యూనివర్సిటీలో వీసీ ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ కాకినాడకు సిద్ధార్థ సంక్షేమ సంఘ చైర్మన్ ఎలైట్ ప్రాసెస్ టెక్నాలజీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ తోట సుబ్రహ్మణ్యం తోట కనకదుర్గ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య కె.వి. స్వామి విశ్వవిద్యాలయ సిబ్బంది హాజరై ఓపెన్ ఎయిర్ థియేటర్ ను ప్రారంభించారు. దీనికి సంబంధించిన వివరాలను వీసీ ప్రసన్నశ్రీ తెలియజేస్తూ ఎలైట్ ప్రాసెస్ టెక్నాలజీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ తోట సుబ్రహ్మణ్యం తండ్రి తోట హరిబాబు జ్ఞాపకార్థం రూ. 25 లక్షల రూపాయలు ఆర్థిక సహకారం తో ఓపెన్ ఎయిర్ థియేటర్ ను నిర్మించి బహుకరించారని తెలిపారు.విశ్వవిద్యాలయ అభివృద్ధిలో పూర్వ విద్యార్థిగా తోట సుబ్రహ్మణ్యం భాగస్వామ్యం కావడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన్ని వి.సి అభినందించారు. వివిధ కార్యక్రమాలకు ఓపెన్ ఎయిర్ థియేటర్ చక్కని వేదిక అవుతుందని విశ్వ విద్యాలయం చరిత్రలో ఒక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. తోట సుబ్రహ్మణ్యాన్ని స్ఫూర్తిగా తీసుకొని సహృదయంతో విశ్వవిద్యాలయ ప్రగతిలో అందరూ భాగస్వామ్యం కావాలని ఆమె ఈ సందర్భంగా కోరారు. పూర్వ విద్యార్థి తోట సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ జరిగిన సెమినార్ కి హాజరైనప్పుడు వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ విశ్వవిద్యాలయాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరాలని వెంటనే విరాళాన్ని ప్రకటించి పనులు ప్రారంభించామని తెలిపారు. తనకు అవకాశం కల్పించిన వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ కి కృతజ్ఞతలు తెలిపారు.సుబ్రహ్మణ్యం సహకారానికి విశ్వవిద్యాలయం తరుపున ఆయన్ను సన్మానించి వీసీ అభినందించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు కంపెనీ హెచ్.ఆర్ బాలాజీ ఫైనాన్స్ మేనేజర్ ఈశ్వర్ ఆఫీస్ మేనేజర్ రమేష్ రెడ్డి అడ్మిన్ స్టాఫ్ ఎస్. జాన్ పాల్ ఇంజనీర్ సుందర్ సునీల్ పాల్గొన్నారు

# వార్షిక రుణ లక్ష్యాల్లో జిల్లాకు 185.82 శాతం ప్రగతి

- డీఆర్వో టీ సీతారామ మూర్తి




**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 29:**

సీసీఆర్సీ కార్డులు కలిగిన కౌలు రైతులకు బ్యాంకర్లు తప్పని సరిగా పంట రుణాలు మంజూరు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో) టీ సీతారామమూర్తి సూచించారు. శుక్రవారం సాయంత్రం బొమ్మూరు కలెక్టరేట్ లో నిర్వహించిన జిల్లా సలహా కమిటీ, జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశానికి డీఆర్ఓ ముఖ్య అతిథిగా హాజరై బ్యాంకర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక రుణ ప్రణాళికపై సమీక్ష చేపట్టినట్లు తెలిపారు. ప్రాధాన్యతా రంగంలో రూ.18,843 కోట్ల రుణ లక్ష్యానికి గాను రూ.27,711 కోట్ల రుణాలు మంజూరు చేసి 147.05 శాతం ప్రగతి సాధించినట్లు పేర్కొన్నారు. నాన్‌ప్రయారిటీ రంగంలో రూ.5,087 కోట్ల లక్ష్యానికి గాను రూ.16,757 కోట్ల రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. మొత్తం జిల్లాకు రూ.23,930 కోట్ల రుణ లక్ష్యానికి గాను రూ.44,468 కోట్ల రుణాలు మంజూరు చేసి 185.82 శాతం ప్రగతి నమోదైనట్లు వెల్లడించారు. జిల్లాలో కౌలు రైతులకు 69,537 సీసీఆర్సీ కార్డులు జారీ చేయగా, అందులో కేవలం 10,896 మంది రైతులకు మాత్రమే రూ.93.83 కోట్ల పంట రుణాలు మంజూరయ్యాయని తెలిపారు. మిగిలిన అర్హులైన కౌలు రైతులకు రుణాలు ఎందుకు అందలేదని బ్యాంకర్లను ప్రశ్నించారు. వ్యవసాయ శాఖ అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో ప్రత్యేక సమీక్ష నిర్వహించి అర్హులైన ప్రతి కౌలు రైతుకు పంట రుణాలు అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో పశు కిసాన్ క్రెడిట్ కార్డుల కింద 2,834 మందికి రూ.46.47 కోట్ల రుణాలు మంజూరు చేసినట్లు బ్యాంకు అధికారులు వివరించారు.

ప్రధాన మంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం కింద 411 ప్రాజెక్టులకు రూ.14.31 కోట్ల మార్జిన్ మనీతో రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల స్వయం సహాయక సంఘాల మహిళలకు బ్యాంకు లింకేజ్ ద్వారా అందిస్తున్న రుణాల్లో ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి 107.76 శాతం ప్రగతి సాధించినట్లు వెల్లడించారు. పీఎం సూర్యా ఘర్ ముఫ్త్ బిజిలీ యోజనా, పీఎం విశ్వకర్మ యోజనా పథకాల కింద రుణాల మంజూరులో బ్యాంకర్లకు ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత శాఖల దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని డీఆర్ఓ తెలిపారు. ఈ పథకాల అమలుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఈ సమావేశంలో యూనియన్ బ్యాంక్ రీజినల్ హెడ్ ఏ విశ్వేశ్వరరావు, నాబార్డ్ డీడీఎం చక్రధర్ రావూరి, ఆర్‌బీఐ ఏజీఎం డీ కిరణ్ కుమార్, లీడ్ బ్యాంకు మేనేజర్ డీవీ ప్రసాద్, జిల్లా అధికారులు, వివిధ బ్యాంకుల డీజీఎంలు, ఏజీఎంలు, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.



# వివాహితతో అక్రమ సంబంధం.. ఆపై హత్య





**ఏలూరు మే 29 (మనసులో మాట)**

ఏలూరు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈనెల 18వ తేదీన నమోదైన మిస్సింగ్ కేసును చేదించామని డిఎస్పి శ్రావణ్ కుమార్ శుక్రవారం తెలిపారు. వట్లూరు పంచాయతీ సౌరీ పురం గ్రామానికి చెందిన మల్లవల్లి విశాలి (36) వివాహేతర సంబంధంతో దారుణమైన హత్యకు గురైందన్నారు. ప్రతిరోజు ఇంటికి వచ్చి పాలు పోసే ఫ్రాన్సిస్ అనే వ్యక్తితో వివాహేతర సంబంధం ఏర్పడిందన్నారు. కొంతకాలం తర్వాత మనం చేసేది మంచిది కాదు అంటూ విశాలి చెప్పటంతో ప్రియుడికి అనుమానం ఏర్పడింది. తనను కాదని వేరే వాళ్ళతో మాట్లాడుతుందేమో అని అనుమానముతో గతంలో ఆమె అడిగిన డబ్బును ఇస్తానంటూ ప్లాన్ ప్రకారం హనుమాన్ జంక్షన్ రామన్నాడు. నూజివీడు మండలం పల్లెర్లమూడి పోలవరం కాలువ ప్రక్కన ఆమెను తీసుకెళ్లి చున్నీతో గొంతు బిగించి ఊపిరాడకుండా చేశాడు. ఆపై పెద్ద రాయితో చాతిపై బలంగా కొట్టి ప్రాణాలు తీసి శవాన్ని పొగలో పడవేశాడు. హత్య చేసిన 5 రోజుల తర్వాత మళ్లీ ఘటన స్థలానికి వెళ్లి శవాన్ని లోతుగా గుంత తవ్వి పూడ్చి పెట్టాడు. ఆమె బట్టలు వస్తువులను కాల్చి వేశాడు. పోలీసులను కుటుంబ సభ్యులను తప్పు ద్రావ పట్టించడానికి ఆమె బ్రతికే ఉందని బ్రమ కల్పించడానికి వివిధ ప్రాంతాల్లో తిరుగుతూ ఫోన్ నుంచి భర్తకు వాట్సప్ చాటింగ్ చేయడం కొన్నిసార్లు ఫోన్ ఎత్తి మాట్లాడకుండా ఉండటం లాంటి నాటకాలు ఆడాడు. చివరగా ఆమె ఫోను పగలగొట్టి చెరువులో పడవేశాడు. పోలీసులు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి గురువారం అతన్ని అరెస్టు చేసి విచారించగా నేరాన్ని అంగీకరించాడు. నిందితుడు చూపిన సమాధి ప్రదేశానికి పోలీసులు వెళ్లి తాహసీల్దార్ సమీక్షంలో విశాలి శవాన్ని బయటకు వెలికి తీశారు. అక్కడే ఇన్వెస్ట్ పంచినామా నిర్వహించి వైద్య బృందం సమక్షంలో పోస్ట్ మర్డర్ పూర్తి చేశామని డిఎస్పి వెల్లడించారు.

# ఎల్ఆర్ఎస్ పెండింగ్ కేసుల పరిష్కారానికి

- ఇంజనీరింగ్ విద్యార్థుల ఇంటర్న్‌షిప్

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 29:**

లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్) పరిధిలో పెండింగ్‌లో ఉన్న ఐపీఎల్పీ లను త్వరితగతిన పూర్తి చేసేందుకు గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ, దివాన్ చెరువు, ఆదిత్య యూనివర్సిటీ, సూరంపాలెం నుంచి ఇంజనీరింగ్ విద్యార్థులను ఇంటర్న్‌షిప్ ద్వారా తీసుకుంటున్నట్లు రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి తెలిపారు.




రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (రుడా) కార్యాలయంలో శుక్రవారం రుడా చైర్‌పర్సన్ బొడ్డు వెంకట రమణ చౌదరి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ బొడ్డు వెంకటరమణ మాట్లాడుతూ అనధికారిక లేఅవుట్లను క్రమబద్ధీకరించడం ద్వారా ప్రణాళికాబద్ధమైన పట్టణాభివృద్ధికి ఎల్ఆర్ఎస్ కీలకమన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన, పెండింగ్ కేసుల పరిష్కారం నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రుడా పరిధిలో భారీ సంఖ్యలో దరఖాస్తులు రావడంతో వాటి పరిష్కారాన్ని వేగవంతం చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ జీవీఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ కళాశాల విద్యార్థులకు ముందుగా ఇంట్రడక్షన్ క్లాసులు నిర్వహించి ఐపీఎల్పీ ప్రక్రియపై రెండు రోజుల పాటు పూర్తి స్థాయి శిక్షణ అందిస్తామని తెలిపారు. అనంతరం వారిని ఏపీఓలు, జేపీఓల ఆధ్వర్యంలో నియమించి ఐపీఎల్పీ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి ఎల్ఆర్ఎస్ ను త్వరితగతిన అమలు చేస్తామని చెప్పారు. ఈ శిక్షణ కార్యక్రమంలో విద్యార్థులకు ఎల్ఆర్ఎస్ స్కీమ్‌కు సంబంధించిన నియమ నిబంధనలు, ఐపీఎల్పీ తయారీకి అవసరమైన సమాచార సేకరణ, ఆమోద ప్రక్రియ తదితర అంశాలపై మొదటి రోజు క్షుణ్ణంగా శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమం శనివారం కూడా రుడా కార్యాలయంలో కొనసాగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఎం సాయి బాబ, ప్లానింగ్ ఆఫీసర్ ఎన్ శ్రీనివాస్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఆర్ ప్రశాంత్, ఏపీఓలు, జేపీఓలు, డబ్ల్యూపీఆర్ఎస్ లు, రుడా సిబ్బంది, గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ, ఆదిత్య యూనివర్సిటీ సివిల్ హెచ్‌వోడీలు పాల్గొన్నారు.

# తొలకరి వర్షా లకు సిద్ధంగా విత్తన గుళికలు

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 29:**

రాజమహేంద్రవరం రూరల్ మండలం తొర్రేడు గ్రామంలో ఏపీ సీఎన్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయానికి ప్రోత్సాహంగా విత్తన గుళికల తయారీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. పీఎండీఎస్ క్యాడర్ కంఫర్ట్ బ్లాక్ 10 ఎకరాలు, రైతు కంఫర్ట్ బ్లాక్ 10 ఎకరాల పరిధిలో మినుములు, పెసలు, సెనగలు, బొబ్బర్లు, గోంగూర తదితర



పంటలకు సంబంధించిన సుమారు 100 కిలోల విత్తనాలతో గుళికలు తయారు చేశారు.

ప్రకృతి వ్యవసాయ విధానంలో భాగంగా రైతులు మినుములు, పెసర్లు, బొబ్బర్లు, జొన్నలు, శనగలు, జీలుగ వంటి విత్తనాలను గుళికల రూపంలో తయారు చేసి తొలకరి వర్షాలకు అనుగుణంగా తమ పొలాల్లో విత్తుకోవాలని ప్రకృతి వ్యవసాయ క్యాడర్లు సూచించారు. విత్తన గుళికల వినియోగం ద్వారా విత్తనాలు ఆరోగ్యకరంగా మొలకెత్తడమే కాకుండా, విత్తనం ద్వారా వ్యాపించే తెగుళ్లను నివారించవచ్చని తెలిపారు. అలాగే తొలకరి వర్షాల్లో విత్తనాలు పాడవకుండా సులభంగా మొలకెత్తేందుకు ఈ విధానం దోహదపడుతుందని వివరించారు. విత్తన గుళికల తయారీలో ఐదు రకాల విత్తనాలను ఎంపిక చేసి, బంకమట్టి, బూడిద, ఘన జీవామృతం, బీజామృతం, తగినంత నీటితో మిశ్రమం తయారు చేసినట్లు తెలిపారు. ప్రతి రైతు తన పొలంలో ఈ విధానాన్ని అనుసరిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ దుర్గాదేవి, ఐసీఆర్పీ హరికుమారి, టీఐసీఆర్పీ గీత, వీఏఏ భవాని రైతులు తదితరులు పాల్గొన్నారు.





# సీఎం తుని పర్యటనా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్





**కాకినాడ (మనసులో మాట), మే 29:**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జూన్ 1న తుని మండలం పర్యటనకు సంబంధించి చామవరం గ్రామం వద్ద జరుగుతున్న ఏర్పాట్లను శుక్రవారం జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్.. అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా చామవారం గ్రామంలో వద్ద జరుగుతున్న ప్రజా వేదిక, సభా ప్రాంగణం, హెలిప్యాడ్, పార్కింగ్ తదితర పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ.. పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి జూన్ 1న తుని మండలం చామవారంలో పర్యటించనున్నారన్నారు. ఈ పర్యటనకు సంబంధించిన పనులు ముమ్మరంగా సాగుతున్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు పటిష్ఠంగా చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దాపురం ఆర్డీవో పీ కృష్ణమూర్తి, తుని నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఎన్ శ్రీధర్, తుని తహసీల్దార్ జీవీఎస్ ప్రసాద్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# నేటితో జనగణన గడువు పూర్తి: జేసీ

**ఏలూరు, మే, 29(మనసులో మాట)**



జనగణన ను నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయవలసిన బాధ్యత తహసీల్దార్లదేనని,జిల్లాలో ఇండ్లగణన ను శనివారం నాటికి పూర్తిచేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ తహసీల్దార్లకు స్పష్టం చేశారు.జనగణన ప్రగతి, జూన్ నెలలో పంపిణీ చేయవలసిన పట్టాదార్ పాస్ పుస్తకాలు, తదితర అంశాలపై శుక్రవారం సాయంత్రం రెవిన్యూ అధికారులతో జాయింట్ కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా అభిషేక్ గౌడ మాట్లాడుతూ జనగణన ను ఈనెల 30వ తేదీలోగా పూర్తిచేయవలసి ఉన్నప్పటికీ ఇంకా పూర్తి కాకపోవడంపై జేసీ తహసీల్దార్లపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, జనగణన ను పూర్తిచేసేందుకు కేవలం ఒక్కరోజు మాత్రమే ఉందని, నిర్దేశించిన సమయంలోగా పూర్తిచేయవలసిన బాధ్యత తహసీల్దార్లదేనని ఈ విషయంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తప్పవన్నారు. ప్రస్తుతం చేస్తున్న జనగణనను 2011 జనాభా వివరాలతో పోల్చి చూడాలన్నారు.జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి బడ్జెట్ లో నిధుల కేటాయింపులో జనగణన వివరాలు అత్యంత ప్రధానమైనదని, సరైన జనాభా వివరాలు లేకపోతే బడ్జెట్ నిధుల కేటాయింపులు తగ్గిపోయే ప్రమాదం ఉందన్నారు.జనగణన లో శాశ్వత వలసదారులను మాత్రమే పరిగణనలోనికి తీసుకోవాలన్నారు. జనగణన ప్రాముఖ్యత తెలియజేసి ప్రతీ ఒక్కరూ తమ కుటుంబ సభ్యులు వివరాలు, తదితర వివరాలను అందించేలా ప్రజలకు అవగాహన కలిగించి, నూరుశాతం గణన జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో జూన్ నెలలో పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీకి ఏర్పాట్లు చేయాలనీ తహసీల్దార్లను ఆదేశించారు. రెవిన్యూ కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో అమలును డివిజినల్ స్థాయి అధికారులు సక్రమంగా పర్యవేక్షించి నూరు శాతం లక్ష్యసాధన జరిగేలా చూడాలన్నారు.జిల్లాలోని తహసీల్దార్ కార్యాలయాలలో టాయిలెట్లు శిధిలావస్థలో ఉంటే, నివేదిక అందించి ప్రతిపాదనలు సమర్పిస్తే వెంటనే మంజూరు చేయడం జరుగుతుందన్నారు.

# వేములపల్లి గౌడన్ లు పరిశీలన

- **పెంకు పురుగుల బాధ తప్పించండి....**

**మండపేట (మనసులో మాట) మే 29**




ద్వారపూడి వేములపల్లి లో ఎఫ్ సి ఐ, స్టేట్ వేర్ హౌస్ కార్పొరేషన్ కి చెందిన గౌడన్ ల నుండి నిత్యం పెంకు పురుగులు వస్తువుంటాయి. ఇది దీర్ఘ కాల సమస్య గా మిగిలింది. ఈ నేపథ్యంలో ఏపీ వేరే హౌస్ కార్పొరేషన్ రీజినల్ మేనేజర్ బండా సత్య నారాయణ శుక్రవారం వేములపల్లి శివారు బంగారమ్మ కాలనీ డ్రైవర్ కాలనీ సమీపంలో ఉన్న బియ్యం నిల్వల గిడ్డంగులని పరిశీలించారు. ఇక్కడ నుండి పెంకు పురుగులు వచ్చి తినే ఆహార పదార్థాలను త్రాగే నీటిని కలుషితం చేస్తున్నాయని ద్వారపూడి గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు కంకటాల మురళీకృష్ణ ఏపీ వేర్ హౌస్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీంతో వేర్ హౌసింగ్ కార్పొరేషన్ రీజనల్ మేనేజర్ బృందం ఇక్కడికి విచ్చేసింది.

గిడ్డంగులు పరిశీలించారు. గోడౌన్ మేనేజర్ భాషకు పలు సూచనలు చేశారు.సమస్యను అరికడతామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు చింతా దొరబాబు, పంతంగి బాలయ్య, కాదా శ్రీను స్థానికులు పాల్గొన్నారు.